RNI Reg-No. 69176/96

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Medchal Malkajgiri
CIRCULATED THROUGHOUT TELANGANA STATE

సంపుటి :31 సంచిక : 245 హైదరాబాద్ సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: గురువారం 09-04-2026 పేజీలు : 12 వెల: 1-00

## కాలుష్య కాసారంగా బంజారా లేక్

- ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలసి పరిశీలన
- చెరువు రక్షణకు చర్యలు తీసుకుంటామన్న రంగనాథ్



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** బంజారాహిల్స్‌లో ఉన్న బంజారా లేక్ ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తాజ్ బంజారా ముందున్న చెరువు తీవ్ర కాలుష్యంతో దుర్గంధభరితంగా మారిందంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన ఫిర్యాదుతో మిగతా 2లో..

## భవానీపూర్‌లో మమత నామినేషన్

భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు... నా జీవితం ఇక్కడే ప్రారంభం అయిందని వెల్లడి



**కోల్‌కతా, ఏప్రిల్ 8 (ఆర్ఎన్ఎ):** పశ్చిమబెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల హడావుడి నెలకొంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గం భవానీపూర్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. తన జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైందని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు. నామినేషన్ వేయడానికి ముందు ఖాళీఘాట్‌లోని నివాసం నుంచి అలీపుర్ సర్వే భవనం వరకు ఆమె రోడ్‌షో నిర్వహించారు. ఈ క్రమంలో ఆమె మద్దతుదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇక్కడ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆ తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 'నేను పుట్టింది, పెరిగింది భవానీపుర్‌లోనే. నా జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైంది' అని వ్యాఖ్యానించారు. మొత్తం 294 స్థానాల్లోనూ టీఎంసీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)లో భాగంగా.. పలువురి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడంపై మమత ఆందోళన వ్యక్తంచేశారు. 'ఓటర్ల జాబితా నుంచి అనేకమంది పేర్లను తొలగించడం నాకు చాలా బాధ కలిగిస్తోంది. ఓటరు తుది జాబితా ఇంకా ఎందుకు విడుదల చేయలేదో నాకు అర్థంకావడం లేదు. దీనికి వ్యతిరేకంగా మేం మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం' అని అన్నారు. భవానీపుర్ నుంచి మమత మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. దీదీకి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గం నుంచి భాజపా తన అభ్యర్థిగా సువేందు అధికారిని బరిలోకి దింపింది. ఇక, బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉండనుంది.




# మంత్రులపై బురద జల్లడమే బీఆర్ఎస్ పని

- వారికున్న బురదను మాకు అంటించాలని యత్నం
- నాదర్ గుల్, వట్టినాగులపల్లి భూమలుపై నిందలు
- హరీష్‌కు వాటా దక్కక పోవడంతో ఇప్పుడు విమర్శలా
- మండిపడ్డ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** నాదర్‌గుల్ భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నేత హరీశ్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లో మూడు సంస్థలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు. భూముల మ్యుటేషన్ మిగతా 2లో..

## తాగుబోతు ర్యాష్ డ్రైవింగ్‌కు ముగ్గురు బలి


ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు..మరో యువకుడు మృతి



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఓ తాగుబోతు డ్రైవర్ సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. మూడు కుటుంబాల్లో కడుపుకోత పెట్టాడు. ముగ్గురు యువకులు దర్మరణం చెందారు. భవిష్యత్‌పై ఎంతో కలలతో ఇంజనీరింగ్‌లో అడుగుపెట్టిన ఇద్దరు విద్యార్థులు అసువులు బాసారు. వివరాల్లోకి వెళితే.. సాగర్ రోడ్డు హస్తినాపురం వద్ద బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మద్యం మత్తులో కారు ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఓ వ్యక్తి.. ద్విచక్ర వాహనాన్ని, నడిచి వెళ్తున్న మరో యువకుడిని ఢీకొట్టాడు. వీరిని వంద మీటర్ల వరకు ఈడ్చుకెళ్లి కారు పల్టీ కొట్టింది. ఘటనలో ద్విచక్రవాహంపై వెళు తున్న మహావీర్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు శివ, సందీప్ మృతి చెందారు. రోడ్డుపై నడిచివెళ్తున్న మరో మిగతా 2లో..

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.... తీర్పును 22కు వాయిదా వేసిన హైకోర్టు



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును ఈ నెల 22కు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై ఇప్పటికే కోర్టు వాదనలు విన్నది. బుధవారం తీర్పు వెలువరించాల్సి ఉండగా.. తీర్పును వాయిదా వేసింది. జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో 6ను జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్, ఐఏఎస్ మాజీ అధికారి ఎస్.కె.జోషిలు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. అయితే, ఈ వ్యవహారంపై తీర్పును ధర్మాసనం ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. కాళేశ్వరం అవకతవకలపై విచారణ కోసం 2024 మార్చి 14వ తేదీన ప్రభుత్వం జీవో నంబర్ 6ను జారీ చేస్తూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. ఈ జీవోను సవాల్

## నౌకలు హర్మూజ్ దాటడానికి ఎలాంటి టోల్ ఫీజ్ వద్దు: ఒమన్




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (ఆర్ఎన్ఎ):** నౌకలు హర్మూజ్ జలసంధిని దాటడానికి ఎలాంటి టోల్ ఫీజ్ వద్దని ఒమన్ తేల్చిచెప్పింది. ఇరాన్ చేసిన ప్రతిపాదనను ఆ దేశం వ్యతిరేకించింది. హర్మూజ్ కు ఇరువైపులా ఉన్న ఈ రెండు దేశాలు.. టోల్ విధించే విషయంపై చర్చించాయి. అనంతరం జలసంధిని దాటే నౌకలపై ఎలాంటి రుసుము విధించబోమని హామీ ఇచ్చే ఒప్పందాలపై ఒమన్ ప్రభుత్వం సంతకాలు చేసినట్లు ఆ దేశ రవాణా శాఖ మంత్రి వెల్లడించారు. ఈ వ్యూహాత్మక కీలక ప్రదేశంలో స్వేచ్ఛాయుత, సురక్షితమైన నౌకాయానాన్ని కొనసాగించడానికి తమ దేశం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఉత్తరాన ఇరాన్, దక్షిణాన ఒమన్ వరకు వ్యాపించి ఉన్న కీలక జలసంధే ఈ హర్మూజ్. కేవలం 53 కి.మీ. విస్తీర్ణం కలిగిఉంది. ఇన్నాళ్లు ఇది ప్రపంచదేశాలకు ఒక అంతర్జాతీయ జలమార్గంగా ఉంది. దాంతో ఎలాంటి ఫీజులు చెల్లించలేదు. కాగా కాల్పుల విరమణ కోసం ఇరాన్..అమెరికాకు పంపిన 10 డిమాండ్లలో హర్మూజ్ వద్ద టోల్ విధించడం కూడా ఉంది. దీని ద్వారా సమీకరించిన డబ్బును తమ దేశ పునర్నిర్మాణానికి ఉపయోగించాలని ఇరాన్ భావిస్తోంది. అందుకు అమెరికా సైతం అంగీకరించడంతో హర్మూజ్ జలసంధి మీదుగా వెళ్లే నౌకల నుంచి ఫీజు వసూలుచేయడానికి ఇరాన్-ఒమన్‌లకు అవకాశం లభించినట్లైంది. ఈ నేపథ్యంలో ఒమన్ ఈ ప్రకటన చేయడం గమనార్హం.

## ఐదు రాష్ట్రాల ఎన్నికల తరవాత ఫోకస్

- ప్రధాని మోడీ ఏం ఆలోచిస్తారో ఎవ్వరికీ తెలియదు
- నితిన్ నబిన అధ్యక్షుడిని చేస్తారని ఎవ్వరూ ఊహించలేదు
- మీడియాతో బిజెపి ఎంపి లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రధాని మోదీ ఏం మిగతా 2లో..

## తెలంగాణలో మరో రెండు ఎయిర్‌పోర్టులు

వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు త్వరలో శంకుస్థాపన... వెల్లడించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణ ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో మరికొన్ని రోజుల్లో రెండు నూతన విమానాశ్రయాలు నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు నిర్మించనున్నట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయానికి మూడు నెలల్లో శంకుస్థాపన జరగనుందని కేంద్ర మంత్రి శుభవార్త చెప్పారు. అలాగే ఆదిలాబాద్‌లోనూ మరో కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాల్లో నూతన ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. రక్షణ శాఖకు సంబంధించి శిక్షణ కోసం ఈ విమానాశ్రయాన్ని వినియోగించుకోవాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించినట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అదే విమానాశ్రయంలో పౌర విమానయాన శాఖ టెర్మినల్ నిర్మాణం చేసుకునేందుకు రక్షణ మంత్రి అంగీకారం తెలిపారని ఆయన చెప్పారు. రక్షణ శాఖ అవసరాలతోపాటు సాధారణ విమాన సర్వీసులు కూడా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. ఈనెల 17వ తేదీన అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రక్షణ శాఖ తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణం ప్రారంభం కానుందంటూ తీపి మిగతా 2లో..

## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

- ఖరీఫ్ సీజన్ కోసం నూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ
- రూ.41,533.81 కోట్లు కేటాయింపు
- జైపూర్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (ఆర్ఎన్ఎ):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం నూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే మిగతా 2లో..

**మొదటి పేజీ తరువాయిలు**

## కాలుష్య కాసారంగా బంజారా లేక్

రంగంలోకి దిగిన కమిషనర్ రంగనాథ్ బుధవారం ఎమ్మెల్యే దానం నాగేందర్ తో కలిసి బంజారా లేక్ ను పరిశీలించారు. చెరువులోకి మురుగు నీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు చేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు రంగనాథ్. ఒకప్పుడు మంచినీటి సరస్సుగా బంజారా లేక్ ఇప్పుడు అత్యంత కలుషిత జలవనరుగా మారిందని అన్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో రహదారి నిర్మాణం, చెరువు ఉనికికే ముప్పు తెచ్చిందని అన్నారు. కట్టమైసమ్మ ఆలయానికి వెళ్లే మార్గం ఆక్రమణపై భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చాయని.. ప్రభుత్వ భూమిని కాపాడుతూ చెరువు పునరుద్ధరణకు సమగ్ర నివేదిక సిద్ధం చేస్తామన్నారు కమిషనర్ రంగనాథ్. నివాసాలను ప్రభావితం చేయకుండా చెరువు రక్షణ చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. నాలాలు మూసివేసే నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు రంగనాథ్. అనంతరం శంషాబాద్ లోని మామిడిపల్లిలో నాలుగైదు చెరువులు మాయమయ్యాయన్న ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు రంగనాథ్. ఒంగోని కుంట, కనకయ్య కుంట, మద్రివాణి కుంట, ఎర్రకుంట ఆక్రమణలపై సీరియస్ అయ్యారు రంగనాథ్. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల నుంచి పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశాలు జారీ చేశారు. వరద కాలువలు ఆక్రమణలతో మూసివేతకు గురై వర్షాకాలంలో నీటిమునిగే ప్రమాదం ఉందని..ఆక్రమణదారులతో సమావేశమయ్యి స్వచ్ఛందంగా తొలగించకపోతే హైడ్రా చర్యలు తప్పవని హెచ్చరించారు. చెరువులు, కాలువలపై పూర్తి స్థాయి డేటా సేకరణకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు రంగనాథ్.

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

చేస్తూ రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేపట్టిన విచారణ ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని పిటిషనర్లు పేర్కొన్నారు. తమపై అభియోగాలు మోపే ముందు, తమ వాదనలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా విచారణ సాగుతోందని వారు కోర్టుకు విన్నవించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలికితీసేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కమిషన్ తన నివేదికను అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే సిద్ధం చేసిందని కోర్టుకు తెలిపింది. విచారణలో భాగంగా పిటిషనర్లందరికీ నోటీసులు ఇచ్చి, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్తున్నామని, కాబట్టి ఈ పిటిషన్లను కొట్టివేయాలని ప్రభుత్వం కోరింది. చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని బెంచ్ ఇరుపక్షాల వాదనలను సుదీర్ఘంగా విన్న తర్వాత, నేడు వెలువరించాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

## తాగుబోతు ర్యాష్ డ్రైవింగ్‌కు ముగ్గురు బలి

యువకుడు కూడా మృతి చెందాడు. దీంతో కారు డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కళాశాల విద్యార్థులు ఆందోళనకు దిగారు. డ్రైవర్‌ను తమకు అప్పగించాలని విద్యార్థులు నినాదాలు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపు చేశారు. భారీగా పోలీసులు మోహరించడంతో పోలీసులకు విద్యార్థులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ప్రమాదం చేసిన వ్యక్తిని తమకు అప్పగించాలని విద్యార్థులు రోడ్డుపై ఆందోళనకు దిగారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తెలంగాణలో మరో రెండు ఎయిర్‌పోర్టులు

కబురు చెప్పారు. సుమారు 430 ఎకరాలుంటే ఎయిర్ బస్ రాకపోకలకు వీలుగా విమానాశ్రయం ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఇదే విషయంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్ స్ట్రిప్ ఉందని.. ఆ స్థలంలో నూతన విమానాశ్రయం కట్టాలని చాలాకాలంగా డిమాండ్ ఉందని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి చర్చించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు.

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బడ్జెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది. కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. ÷రాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ రి÷నైర్ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

## ఎసిబికి చిక్కిన లంచగొండి హెడ్మాస్టర్

**మహబూబాబాద్, ఏప్రిల్ 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఉపాధ్యాయుడు లంచావతారమెత్తాడు. ఏకంగా హెడ్మాస్టర్ లంచం తీసుకోవడంతో చర్చనీయాంశమైంది. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. గూడూరు మండలం అయోధ్యపురంలో పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇన్చార్జ్ ఎంఈఓగా వ్యవహరిస్తున్న రవికుమార్ టీచర్ ఫైల్ క్లియర్ చేయడం కోసం డబ్బులు డిమాండ్ చేశారు. బాధితుడు రూ.15000 లంచమిస్తూ ఏసీబీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు హెడ్మాస్టర్ ను పట్టుకున్నారు. రిటైర్డ్ కాబోయే ఉపాధ్యాయుడి నుంచి ముడుపులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు హెడ్మాస్టర్ పట్టుబడడంతో కలకలం రేపింది.

# మంత్రులపై బురదజల్లడమే బీఆర్ఎస్ పని

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన 2016లోనూ వారి ప్రభుత్వమే ఉందన్నారు. 2014, 2016లో జరిగిన రిజిస్ట్రేషన్లతో ఈ ప్రభుత్వానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. హరీశ్ రావు చెబుతున్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభించారు. భూములు పొందిన వారు నాలా కన్వర్షన్ ఇవ్వట్లేదని 2022లోనే సుప్రీంకోర్టుకు వెళ్లారు. వాళ్లు కోర్టుకు వెళ్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అవి ప్రభుత్వ భూములు అని చెప్పి మేం కౌంటర్ వేశాం అని అన్నారు.. ఆనాడు వాటాల ఒప్పందం చేసుకుని భూములు కట్టబెట్టి ఇవాళ మా మీద నిందలు వేస్తున్నారు. నాదర్ గుల్ భూముల్లో వాటా రాకపోవడంతో హరీశ్ రావు ఇవాళ తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. ప్రొహిబిటెడ్ భూముల్లో ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో నా కుటుంబ సభ్యులెవరూ లేరు. నా కుటుంబ సభ్యులు ఉన్నారని నిరూపించాలని సవాల్ చేస్తున్నా. వట్టి నాగులపల్లి భూముల్లోనూ హరీశ్ రావు పూర్తిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివాదాన్ని కూడా ఈ ప్రభుత్వానికి అంటగట్టారని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడమే బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో అవకతవకలని ఉప ముఖ్యమంత్రిపై తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. సన్న బియ్యం పట్ల ప్రజల్లో వచ్చిన ఆదరణ జీర్ణించుకోలేక పౌర సరఫరాలో అవినీతి అంటూ మంత్రి ఉత్తమ్ పై మరో పుకారు పుట్టించారని అన్నారు. లిక్కర్ బాటిల్స్ కి వేసే స్టిక్కర్ల విషయంలో, టెండర్ల విషయంలో అవకతవకలు అంటూ లిక్కర్ విషయంలో ఎక్సయిజ్ శాఖ మంత్రి జూపల్లి మీద కూడా అదే రకంగా నిందలు వేశారని మండిపడ్డారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో చేపట్టే హ్యామ్ సిస్టంలో రోడ్ల నిర్మాణం చేపడితే... బీఆర్ఎస్ ఉనికికి ప్రమాదం వస్తుందని.. మంత్రి కోమటిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేశారని.. క్రషర్లు అంటూ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని పొంగులేటి అన్నారు. ఇలా ప్రతి మంత్రి మీద తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మీద ఉన్న బురదను ప్రభుత్వం మీద చల్లితే..వారు శుభ్రంగా ఉంటామని భ్రమలలో బతుకుతూ అసత్యాలని నిజాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

# ఐదు రాష్ట్రాల ఎన్నికల తరవాత ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

ఆలోచిస్తారో రెండో వ్యక్తికి కూడా తెలియదన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్‌ను ఎంపిక చేస్తారని ఎవ్వరూ ఊహించలేదని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నిలబడడం అంతా ఈజీ కాదని చెప్పారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదన్నారు. అయితే కవిత ప్రస్తుతం ప్రస్తావిస్తున్న అంశాలు.. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఒక ఎన్నిక తీసుకుని ఎప్పుడూ అంచనా వేయడం తప్పు అని అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు తరువాత.. మొత్తం వన్ సైడేనని అన్నారు. ఇప్పటికే మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే విషయం ప్రజల్లోకి వెళ్లిందని తెలిపారు. బట్ట కాల్చి మీద వేస్తే.. ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చునని చెప్పారు. తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ సమావేశాలకు ప్రజలు భారీగా వస్తున్నారని.. కానీ ఆ పార్టీ జస్ట్ 5 లేదా 6 సీట్ల కంటే ఎక్కువ గెలవదన్నారు. తెలంగాణలో హేట్ స్పీచ్ బిల్లు తెచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారని ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు. ముస్లింలను రెచ్చగొట్టే వ్యాఖ్యలపై సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది హేట్ స్పీచ్ కాదా? అని సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు.

# వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌పై దుండగుల రాళ్లదాడి

**గస్తీ పోలీసులు రావడంతో ముఠా పరార్... ముఠాలో పోలీసులకు చిక్కిన ఇద్దరు మహిళలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఒడిశా, బిహార్ రాష్ట్రాల తరహాలో తెలంగాణలోనూ రైలుపై దాడి జరగడం కలకలం రేపింది. తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ లక్ష్యంగా దుండగులు రాళ్లతో దాడికి తెగబడ్డారు. గస్తీలో ఉన్న పోలీసులు అప్రమత్తమవ్వడంతో దుండుగులు పారిపోయారు. ఈ క్రమంలో వారిని పట్టుకునేందుకు సినీఫక్కీలో పోలీసులు చేజింగ్ చేశారు. కానీ 30 మంది గ్యాంగ్ తప్పించుకుని వెళ్లింది. అయితే గ్యాంగ్‌లోని ఇద్దరు మహిళలు మాత్రం పట్టుబడ్డారు. సికింద్రాబాద్ నుంచి తిరుపతి బయల్దేరిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ గతరాత్రి తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ దాటుతున్న సమయంలో ట్రాక్ పక్కన 30 మంది గ్యాంగ్ మాటు వేసి ఒక్కసారిగా రాళ్ల వర్షం కురిపించింది. కిటికీలు, బోగీలకు రాళ్లు తగలడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. సరిగ్గా అదే సమయంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు ఆ గుంపును గమనించి అడ్డుకునే ప్రయత్నం చేశారు. గ్యాంగ్‌ను పట్టుకునేందుకు పోలీసులు యత్నించగా.. సుమారు 30 మంది గుంపు పోలీసులనే రౌండప్ చేసి దాడికి యత్నించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అదనపు బలగాల సాయం కోరారు. దీంతో దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ క్రమంలో వారిని కిలోమీటర్ల మేర ఛేజ్ చేశారు. కానీ నందిగామ మండలంలోని పాత జాతీయ రహదారి పక్కనే ఉన్న ఎన్‌సీఎల్ వెంచర్ గుండా పరుగులు తీసి చీకట్లో తప్పించుకున్నారు. కానీ ఇద్దరు మహిళలు మాత్రం పోలీసులకు చిక్కారు. వారిని బిహార్, ఒడిశా, రాజస్థాన్‌కు చెందిన ముఠాలుగా పోలీసులు అనుమానిస్తున్నారు. అరెస్టయిన ఆ ఇద్దరు మహిళలను విచారించగా, తాము రుద్రాక్ష మాలలు అమ్ముకోవడానికి వచ్చామని చెబుతున్నారు. అయితే, అర్ధరాత్రి వేళ రైలుపై దాడికి గల కారణాలపై వారు సరైన వివరణ ఇవ్వడం లేదని, వారి వేషధారణ, ప్రవర్తనపై పోలీసులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వీరంతా పక్కా ప్రణాళికతోనే రైళ్లను లక్ష్యంగా చేసుకున్నారా? అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. పరారైన ఆ 30 మంది గుంపు కోసం పోలీసులు రాత్రంతా వెంచర్లలో గాలింపు చర్యలు చేపట్టారు. రాజస్థానీ వేషధారణలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నందిగామ, తిమ్మాపూర్ పరిసర గ్రామాల్లోని ప్రజలు అపరిచితులకు ఆశ్రయం ఇవ్వకూడదన్నారు రైల్వే ట్రాక్‌ల సమీపంలో అనుమానిత కదలికలు ఉంటే డయల్ 100 కి కాల్ చేయాలని కోరారు. ప్రస్తుతం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు ముమ్మరం చేశారని, ఈ ముఠా వెనుక ఏదైనా పెద్ద కుట్ర ఉందా లేదా వీరు దొంగతనాల కోసం ఇలా చేస్తున్నారా అనేది తేలాల్సి ఉంది.

# ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఏటీఎం

**ఢిల్లీకి గులాంగిరీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం... కొత్త పార్టీతో సామాన్యులకు అండగా నిలుస్తాం**

**కాంగ్రెస్ అవినీతిపై ఇక నిరంతరంగా నిలదీస్తాం... ఏప్రిల్ 25 చరిత్రను మార్చే రోజు అవుతుంది**

**జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. బుధవారం తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు. ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరఫున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు. కొత్త తరహా రాజకీయాలు, ప్రజల కోసం మంచి చేసే రాజకీయాలు ఎలా ఉంటాయో చూపిస్తామని కవిత పేర్కొన్నారు.

# ఎసిబికి చిక్కిన మరో ఇద్దరు పోలీసులు

**2 లక్షలు లంచం తీసుకుంటుండగా పట్టివేత**

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అవినీతి నిరోధక శాఖ అధికారులు మరో ఇద్దరు ప్రభుత్వ అధికారులు చిక్కారు. ఉదయం మహబూబాబాద్ మండలం గూడురు గ్రామంలో ఎంఈవో, స్కూల్ అసిస్టెంట్ లంచం తీసుకుంటూ పట్టుబడగా తాజాగా శంషాబాద్ పరిధిరో సర్కిల్ ఇన్స్‌పెక్టర్, సబ్ ఇన్స్‌పెక్టర్ ఏసీబీ వలకు చిక్కారు. శంషాబాద్ పరిధిలోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కేసులో అరెస్టు చేయకుండా కేసు నుంచి తప్పించడానికి లంచం తీసుకున్న ఇద్దరు పోలీసు అధికారులను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. రాజీవ్ గాంధీ విమానశ్రయం పోలీసు అవుట్ పోస్టులో సీఐగా పనిచేస్తున్న యూ.కె సిద్దేశ్వర్, ఎస్సై సంపతి కనకయ్య రూ. 2 లక్షలు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఓ కేసులో చార్జిషీట్, అరెస్టు చేయకుండా చూడాలని బాధితుడు కోరగా వారు రూ. 5 లక్షలు డిమాండ్ చేశారు. ఇందులో మొదటి విడతగా రూ.2 లక్షలు ఒప్పందం జరిగి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు.

## కోర్టు తీర్పు వచ్చే వరకు ఆగలేరా

**అప్పుడే వెళ్లి రైతులను వేధించాలా**

**హైడ్రా తీరుపై మండిపడ్డ మందకృష్ణ మాదిగ**

**సంగారెడ్డి, ఏప్రిల్ 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఐలాపూర్‌లోని సర్వే నంబర్ -1 నుంచి 220 వరకు గల 1265 ఎకరాల భూమి భూ వివాదంలో పేద రైతులను హైడ్రా ఇబ్బంది పెట్టడం సరికాదని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పద భూములతో సంబంధం లేని రైతులను భయభ్రాంతులకు గురిచేయటం దారుణమని మంద కృష్ణ మాదిగ చెప్పారు. కోర్టు పరిధిలో ఉన్న కేసుల్లో తీర్పు వచ్చేంతవరకు హైడ్రా అధికారులు సంయమనం పాటించాలని సూచించారు. ఈ మేరకు హైడ్రాపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ షాకింగ్ కామెంట్స్ చేశారు. బుధవారం అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని వివాదంలో ఉన్న భూముల రైతులను మంద కృష్ణ మాదిగ, హైకోర్టు అడ్వకేట్ ముఖీం పరామర్శించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడారు. కోర్టు పరిధిలో లేని భూములకు సంబంధించిన రైతుల జోలికి హైడ్రా, రెవెన్యూ అధికారులు రావొద్దని కోరారు. రైతులకు ఉన్న లీగల్ హక్కులకు భంగం వాటిల్లితే సహించబోమని హెచ్చరించారు. ఏదైనా కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా దృష్టి పెడితే ఏ సమస్య ఉండదని తెలిపారు. హైడ్రా తన పరిధిలో పనిచేస్తుందా, అతిక్రమిస్తుందా అనే అంశంపై ఒకసారి ముఖ్యమంత్రి పరిశీలించాలని అన్నారు. హైడ్రా పరిధిలో ఉన్న భూ వివాదాలు పరిష్కారానికి ప్రత్యేక కోర్టు అవసరం ఉందని చెప్పుకొచ్చారు. హైడ్రా అనవసర జోక్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు.

## ఉమ్మడి నిజామాబాద్‌లో పులి సంచారం

**ఆందోళనకు గురవుతున్న సమీప గ్రామాల జనం**

**నిజామాబాద్, ఏప్రిల్ 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల మధ్య పెద్దపులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. మాచారెడ్డి అటవీ ప్రాంతంలో పులి ఉందన్న సమాచారం స్థానిక గ్రామాల ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తోంది. కొన్ని రోజులుగా దోమకొండ, బిక్కనూర్, మాచారెడ్డిలో పులి సంచరిస్తోంది. గేదెలు, ఆవులను మేపేందుకు పశువుల కాపరులు వెళ్లగా.. ఆయా ప్రాంతాల్లో పశువులపై పెద్దపులి ఒక్కసారిగా దాడి చేస్తోంది. ఆహారం కోసం వాటిని చంపేస్తోంది. భయంతో పరుగులు తీసిన పశువుల కాపరులు.. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన అధికారులు మాచారెడ్డి అటవీ ప్రాంతాన్ని జల్లెడపడుతున్నారు. పులి కోసం ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు. నిరంతర నిఘా పెట్టి దాన్ని పట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కెమెరాలకు చిక్కితే అనంతరం బోను ద్వారా దాన్ని బంధిస్తామని చెబుతున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఎవరూ భయపడవద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు అధికారులు. ఒంటరిగా తిరగవద్దని హెచ్చరించారు. వ్యవసాయ పనులకు వెళ్లాల్సి వస్తే గుంపులుగా వెళ్లాలని తెలిపారు. పులిని పట్టుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నామని సమీప గ్రామల ప్రజలు సహకరించాలని కోరారు.

## తెలంగాణ భవన్ ముట్టడికి ఉద్యమకారుల జెఏసి యత్నం

**అడ్డుకున్న పోలీసుల..స్వల్ప ఉద్రిక్తత**

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సభ్యులు ముట్టడించారు. తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ వారు ఆందోళనకు దిగారు. పలువురు ఉద్యమకారులు తెలంగాణ భవన్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అదనపు బలగాలను అక్కడికి తరలించారు పోలీసులు. పోలీసుల తీరుపై ఉద్యమకారుల జేఏసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమకారులను బీఆర్ఎస్ పార్టీ పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. ఉద్యమకారుల సమస్యలపై ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదంటూ తెలంగాణ భవన్ వద్ద ఉద్యమకారుల జేఏసీ సభ్యులు ఆందోళన చేశారు. ఉద్యమకారుల ఆందోళనతో తెలంగాణ భవన్ వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది.

**IN THE COURT OF THE X JUNIOR CIVIL JUDGE**
**CITY CIVIL COURT : AT HYDERABAD**
**O.S.No. 919 OF 2026**

BETWEEN:
Mr.Srinivas Chitturu and others …. Plaintiffs
And
Tahsildar, Mandal Revenue Office
Himayatnagar Mandal and another …. Defendants

To
All Concerned (Defendant No.2)

Take notice that the plaintiffs filed the above suit to declare them as the Legal heirs of Late Smt.Chitturu Parvathi. The said suit stands posted to 04.05.2026 at 10:30 AM for objections/claims. If no objections are received on the said date before the Hon'ble Court, the matter will be disposed of in accordance with law.

(By Court Order)

**(A.M.KIRAN KUMAR)**
**ADVOCATE**
**3-4-533, Barkatpura,**
**Hyderabad - 500 027**

**IN THE COURT OF THE X JUNIOR CIVIL JUDGE**
**CITY CIVIL COURT : AT HYDERABAD**
**O.S.No. 809 OF 2026**

BETWEEN:
Mr.Srinivas Chitturu and others …. Plaintiffs
And
Tahsildar, Mandal Revenue Office
Himayatnagar Mandal and another …. Defendants

To
All Concerned (Defendant No.2)

Take notice that the plaintiffs filed the above suit to declare them as the Legal heirs of Late Sri.Chitturu Trivikrama Rao. The said suit stands posted to 21.04.2026 at 10:30 AM for objections/claims. If no objections are received on the said date before the Hon'ble Court, the matter will be disposed of in accordance with law.

(By Court Order)

**(A.M.KIRAN KUMAR)**
**ADVOCATE**
3-4-533, Barkatpura,
Hyderabad - 500 027

## నేటి మనదేశమ్ సంపాదకీయం


# ప్రపంచాన్ని బలి చేసిన ట్రంప్ యుద్ధోన్మాదం!

అమెరికా–ఇజ్రాయిల్ చేసిన యుద్ధంతో సాధించిందేమిటి? ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదేలు చేసిన ఈ ఇరు దేశాల నేతలు ఇప్పుడు చిద్విలాసంగానే ఉన్నారు. ఇరాన్‌ను సర్వనాశనం చేయాలని చూసి చేతులు కాల్చుకున్నారు. కానీ ప్రపంచ దేశాలు ఆయిల్, గ్యాస్ దొరక్క విలవిల్లాడాయి. ధరలు పెరిగాయి. విమానాలు రద్దయ్యాయి. ఎక్కడికి పోవాలన్నా విమాన ధరలు అందనంతగా పెరిగాయి. ఇంత విధ్వంసం చేసిన ట్రంప్ ..ఇప్పుడు తాత్కాలికంగా రెండు వారాలు యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించారు. నిజానికి శాశ్వతంగా యుద్ధాన్ని ఆపేసి, ఇరాన్ సహా నష్టపోయిన దేశాల పునర్నిర్మాణంలో పాల్గొనాలి. ఇరాన్ అధినేత ఖమేనీని అంతమొందించి, ఇరాన్‌పై బాంబు దాడులు చేసి సాధించింది మాత్రం శూన్యం. ఓ రకంగా చెప్పాలంటే ఈ యుద్ధంలో ట్రంప్ ప్రథమ దోషి. తరవాతి స్థానం నెతన్యాహూది. వీరి యుద్ధ కాంక్షకు, నిరంకుశ వైఖరికి ప్రపంచ దేశాలు అల్లాడాయి. బాంబు దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ హార్ముజ్ జలసంధిని మూసివేసింది. దాంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైపోతోంది. చమురు ధరలు పెరిగాయి. చమురు అందకుండా పోయింది. నౌకలు ఎక్కడిక్కడే నిలిచి పోయాయి. డాలర్ల లెక్కలో ముడిచమురు ధరలు పెరిగిపోయాయి. దాని వెనువెంటనే ఇతర దేశాల కరెన్సీల, ముఖ్యంగా ఆసియా దేశాల కరెన్సీల విలువలు పడిపోవడం మొదలైంది. దీని ఫలితంగా సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో కన్నా ఎక్కువ మోతాదులో మూడవ ప్రపంచ దేశాలలో ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. ఇలా ద్రవ్యోల్బణం పెరిగిపోవడం వలన ప్రజల కొనుగోలు శక్తి హరించుకుపోతోంది. అందువలన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆర్థికమాంద్య ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. చమురుకు కొరత ఏర్పడినందువలన ఎరువుల ఉత్పత్తి తగ్గిపోయింది. దాంతో ఆ ఎరువుల కొరత ఏర్పడింది. దాని ఫలితంగా ఆహారధాన్యాల ఉత్పత్తి దెబ్బ తింటోంది. ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలలో దుర్భర పరిస్థితుల మధ్య శ్రామిక ప్రజానీకం చిక్కుకుపోతున్నారు. ఇలా ట్రంప్ సాధించిన ఘనతలకు ఇవన్నీ నిదర్శనాలుగా చెప్పుకోవాలి. ఈ సంక్షోభానికి దారి తీసిన చట్టవిరుద్ధమైన, అనైతికమైన యుద్ధానికి ముగింపు తాత్కాలికం కారాదు. శాశ్వతంగా యుద్ధాన్ని ముగించేందుకు బేషరతుగా ట్రంప్ అడుగులు వేయాలి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చమురు చాలా చిన్న విషయమే అయినా, చమురు ధరల పెరుగుదల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత స్థాయిలో ప్రభావం చూపడం చూస్తున్నాం. ఎందుకంటే చమురు చుట్టే అన్నీ పెనవేసుకుని ఉన్నాయి. సామ్రాజ్యవాద విస్తరణ, ఆక్రమణ యత్నాలకు ప్రధాన కారణం ముడిపదార్థాల మీద అదుపు సంపాదిం చడమేనని ఇప్పుడు వేరుగా చెప్పాల్సిన పనిలేదు. వెనెజువెలా తరవాత ఇరాన్‌పై దాడి సులభంగా అవుతుందనుకున్న ట్రంప్‌కు ఇదొక పెద్ద షాక్. ఇకముందు ప్రపంచ దేశాలపై దాడులు చేస్తే ఆయా దేశాలు ఎదురుదాడికి సిద్ధంగా ఉంటాయని ట్రంప్ బుద్ధి తెచ్చుకోవాలి. ప్రస్తుత పరిణామాలు ఈ విషయాన్నే బలపరుస్తున్నాయి. ప్రపంచ చమురు ఉత్పత్తుల్లో–ముడి చమురు మాత్రమే కాక దాని నుంచి వచ్చే వివిధ ఉత్పత్తులన్నీ కలుపుకుని–20 శాతం మాత్రమే హార్ముజ్ జల సంధి ద్వారా రవాణా అవుతుంది. రవాణాకు ఆటంకం ఏర్పడింది. ఇంత చిన్న విషయానికే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత పెద్ద స్థాయిలో సంక్షోభం తలెత్తిందంటే చమురు వంటి ముడిసరుకు ఎటువంటి కీలక పాత్ర పోషిస్తోందో బోధపడుతోంది. అంత కీలకమైన పాత్ర పోషించగలగడానికి కారణం చమురు విశ్వవ్యాప్త వాణిజ్య వస్తువు కావడమే అని గుర్తించాలి. అది ఆర్థిక ఇబ్బందులను సృష్టించగలిగే అవకాశం ఎక్కువగా కలిగి ఉంది. దాని ధర పెరగడం వలన కలిగే ద్రవ్యోల్బణ ప్రభావం అంతే తీవ్రంగా ఉంటుంది. ముడి చమురు ధరలో 10 శాతం పెరుగుదల ఉంటే కలిగే ప్రభావం తక్కువగా ఉంటుంది. ముడిచమురు ధరలో వచ్చే మార్పు ఆర్థిక వ్యవస్థ మీద ఇంతటి తీవ్ర ప్రభావాన్ని కలిగించగలదని ఈ నెల రోజుల్లో మనకు అనుభవంలోకి వచ్చింది.డాలర్ విలువ ముడిచమురు విలువతో ముడిపడిపోయి వుంది. అందుకే డాలర్ ఆధిపత్యం కొనసాగేందుకు అమెరికా డాలర్లను ముద్రించి విడుదల చేస్తోంది. ఆ డాలర్లను స్వీకరించడానికి, వాటి విలువను అంగీకరించడానికి ప్రపంచం కూడా సుముఖంగానే ఉంది. అందుచేత ఇప్పుడు ప్రపంచం అంతా డాలర్లు ఎక్కడబడితే అక్కడ ఉన్నాయి. ఈ పరిస్థితిలో డాలర్ ప్రమాణం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి దాపురిస్తే మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచ స్థిరత్వమే ప్రమాదంలో పడుతుంది. అందుచేత చమురు–డాలర్ ప్రమాణాన్ని నిలబెట్టుకోవడం మరింత కీలకంగా మారింది. అలా నిలబెట్టుకోడానికే చమురును ఉత్పత్తి చేసే దేశాల మీద రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయించడానికి అమెరికా పూనుకుంటోంది. అందుకే దాడులుకు తెగిస్తోంది. ముడి చమురుపై పెత్తనం కోసం చేస్తున్న యుద్ధంగా దీనిని యూడాలి. ఇరాన్‌లో ప్రభుత్వాన్ని గద్దె దించేసి తన తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలనన్న ధీమాతో అమెరికా ఇరాన్ మీద దాడికి దిగింది. అయతుల్లా ఆలీ ఖమేనీతో సహా ఇరాన్ ఉన్నతాధికారులను అంతం చేసి,ఇరాన్‌ను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలని, అందుకు ఇజ్రాయిల్‌ను వాడుకోవాలని అమెరికా చూసింది. తన డాలర్ సర్వాధిపత్యాన్ని మరింత బలపరుచుకోవాలన్న ఉద్దేశంతో అమెరికా చేసిన ఈ ప్రయత్నం బెడిసి కొట్టిందనే చెప్పాలి. అయితే ప్రపంచం మాత్రం మూల్యం చెల్లించుకుంది. ఇప్పటికైనా ట్రంప్ కళ్లు తెరవాలి. యుద్ధోన్మాదం నుంచి బయటపడాలి.

# ఇరాన్‌తో యుద్ధానికి పక్షం విరామం

### 15 రోజుల సీజ్‌ఫైర్ ప్రకటించిన ట్రంప్... హర్ముజ్‌పై సుంకాలు విధింపును సమర్థించుకున్న ఇరాన్

**వాషింగ్టన్,ఏప్రిల్8(ఆర్‌ఎన్‌ఎ):** గత 40 రోజులుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా–ఇరాన్ మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు ఆపేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ –అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం తాత్కాలికంగా నిలిచిపోయింది. ఇరాన్, అమెరికాల మధ్య 15 రోజుల సీజ్ ఫైర్ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ది ట్రూత్'లో వరుస పోస్టులు పెడుతున్నారు. తాజాగా, 'ప్రపంచ శాంతికి ఇది గొప్ప రోజు. ఇరాన్‌తో పాటు ఇతర దేశాలు కూడా శాంతి కోరుకుంటున్నాయి. హార్ముజ్ జలసంధిలో ట్రాఫిక్ క్లియరెన్స్‌కు సహకరిస్తాం' అని రాసుకొచ్చారు. అమెరికా సీజ్ ఫైర్ నిర్ణయానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు తెలిపింది. లెబెనాన్ విషయంలో మాత్రం వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేసింది. ఇరాన్, అమెరికా దేశాల మధ్య సీజ్ ఫైర్ ఒప్పందం జరిగినా కూడా హార్ముజ్ విషయంలో ఇరాన్ మాత్రం వెనక్కు తగ్గటం లేదు. ఇప్పటికీ ఇరాన్ నియంత్రణలోనే హార్ముజ్ జలసంధి ఉంది. హార్ముజ్‌లో షిప్పుల నుంచి ఇరాన్ భారీ మొత్తంలో



టోల్ వసూలు చేస్తోంది. టోల్ ఫీజు ఆదాయాన్ని పునర్నిర్మాణానికి ఖర్చు చేస్తామని అంటోంది. పాకిస్థాన్ ప్రధాని సూచనల మేరకే గడువును పొడిగించినట్టు ట్రంప్ తెలిపారు. అయితే కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించడం వెనుక చైనా కీలక పాత్ర పోషించిందని వార్తలు వస్తున్నాయి. 'కాల్పుల విరమణపై చర్చలు జరపడానికి టెహ్రాన్‌ను ఒప్పించడంలో చైనా ప్రమేయం ఉందా' అని విలేకరులు ప్రశ్నించినపుడు 'అవుననే అనుకుంటున్నా. నేను కూడా విన్నాను' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఏడాది మే నెలలో చైనా పర్యటనకు ట్రంప్ వెళ్లబోతున్నారు. ఆ సమయం లోపునే ఈ యుద్ధం ముగిసిపోవాలని చైనా భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పాకిస్థాన్, టర్కీ, ఈజిప్టు వంటి మధ్యవర్తుల ద్వారా ఇరాన్‌ను శాంతి మార్గం వైపు నడిపించడంలో చైనా నిశబ్దంగా పని చేసిందని వార్తలు వస్తున్నాయి. ఇరాన్ యుద్ధంలో బీజింగ్ పాత్రపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా జారీ చేయలేదు. నిజానికి ఈ యుద్ధం ఆగడం చైనాకు కూడా చాలా కీలకం. ఎందుకంటే చైనాకు ఇరాన్ ప్రధాన ఆయిల్ సరఫరాదారు. హార్ముజ్ జలసంధి మూసి వేసి ఉండడం చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలోనే శాంతి చర్చల విషయమై చైనా అధికారులు నేరుగా ఇరాన్ నాయకులతోనే సంప్రదింపులు జరిపినట్టు సమాచారం. ఏదేమైనా, భవిష్యత్తులో ప్రపంచ రాజకీయాల్లో చైనా ప్రభావం మరింత పెరుగుతుందనేందుకు ఈ పరిణామం కీలక సంకేతం.

# ఇరాన్ నుంచి సురక్షితంగా వీడండి

### భారత ప్రజలకు కేంద్రం అడ్వయిజరీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్8(ఆర్‌ఎన్‌ఎ):** ఇరాన్‌లోని భారత పౌరులకు కేంద్రం మరోసారి అడ్వైజరీ జారీ చేసింది. వెంటనే ఆ దేశం నుంచి బయటపడాలని సూచించింది. ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. రాయబార కార్యాలయాన్ని ముందుగా సంప్రదించకుండా.. ఏ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలోకి రావొద్దని పౌరులను హెచ్చరించింది. అలాగే కొన్ని హెల్ప్‌లైన్ నంబర్లను షేర్ చేసింది. ఇరాన్–అమెరికా (ఎసజీని–జాం) రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఈ సూచనలు జారీ కావడం గమనార్హం. నిన్న రాత్రి కూడా కేంద్ర విదేశాంగశాఖ అడ్వైజరీ జారీ చేసింది. అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. ఇళ్లల్లోనే ఉండాలని, అన్ని విద్యుత్, సైనిక స్థావరాలు, బహుళ అంతస్తుల భవనాలకు దూరంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం యుద్ధం తాత్కాలికంగా ఆగడంతో స్వదేశానికి రావాలనుకునేవారికి ఇదొక అవకాశంగా మారింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులకు ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. అవసరమైతే భారత రాయబార కార్యాలయం సహాయం తీసుకోవాలని తెలిపింది. తాము సూచించిన మార్గాల్లో మాత్రమే దేశాన్ని వీడాలని ఎంబసీ ఆదేశించింది. ఎంబసీని సంప్రదించకుండా.. పర్మిషన్ తీసుకోకుండా అంతర్జాతీయ సరిహద్దుల వద్దకు వెళ్లరాదని హెచ్చరించింది. ఈ మేరకు ఎంబసీ బుధవారం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది.

# కాల్పుల విరమణతో ప్రపంచ శాంతి

### ఇదో గొప్ప సుబదినమంటూ ట్రంప్ పోస్ట్

**వాషింగ్టన్,ఏప్రిల్8(ఆర్‌ఎన్‌ఎ):** ఇరాన్‌తో కాల్పుల విరమణపై అమెరికా డీల్ కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్ తన ట్రుత్ సోషల్‌లో ప్రకటన చేశారు. ప్రపంచ శాంతికి ఇది గొప్ప దినం అన్నారు. ఇరాన్ ఇదే కోరుకుంటోందన్నారు. తాజా వార్‌లో ఇరాన్ చాలా దెబ్బతిన్నట్లు చెప్పారు. హార్ముజ్ జలసంధిలో మళ్లీ చమురు నౌకల సందడి పెరుగుతుందని, దీనికి అమెరికా సహకరిస్తుందన్నారు. చాలా పాజిటివ్ యాక్షన్ ఉండబోతుందన్నారు. పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదిస్తారని, ఇరాన్ మళ్లీ పునర్ నిర్మాణ పనలు మొదలుపెడుతుందన్నారు. ఇక రాబోయే రోజుల్లో పశ్చిమాసియాలో స్వర్ణ యుగం ఉండబోతుందన్నారు. తనకు నమ్మకం ఉందన్నారు. రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందాన్ని విక్టరీగా చెప్పుకున్నారు. ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇండోనేషియా స్వాగతించింది. ఇరు దేశాలు సార్వభౌమత్వాన్ని గౌరవించాలని పేర్కొన్నది. దౌత్యం ద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చు అని ఇండోనేషియా విదేశాంగ శాఖ ప్రతినిధి యెన్నె మివాంగ్‌కాంగ్ తెలిపారు.

# యుద్ధ విరమణతో మార్కెట్లకు జోష్

### భారీ లాభాల్లో ప్రారంభం అయిన దేశీయ సూచీలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్8(ఆర్‌ఎన్‌ఎ):** ఇరాన్‌పై రెండు వారాల పాటు దాడులు చేయబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం అంతర్జాతీయ మార్కెట్లలో ఫుల్ జోష్ తీసుకొచ్చింది. మరోవైపు అంతర్జాతీయంగా చమురు ధరలు కూడా భారీగా దిగి వచ్చాయి. ఈ నేపథ్యంలో దేశీయ సూచీలు కూడా భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ బలపడింది. సెన్సెక్స్, నిఫ్టీ మూడు శాతానికి పైగా లాభంతో ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం దాదాపు అన్ని రంగాలూ లాభాల్లోనే కదలాడుతున్నాయి. గత సెషన్ ముగింపు (74,616)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 2500 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ జోరు కొనసాగుతోంది. చాలా రోజుల తర్వాత 77 వేల మార్క్ దాటింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 2670 పాయింట్ల లాభంతో 77,286 వద్ద కొనసాగుతోంది.

మరో వైపు నిఫ్టీ కూడా లాభాల బాటలోనే సాగుతోంది. ప్రస్తుతం 777 పాయింట్ల నష్టంతో 23,900 వద్ద కదలాడుతోంది.

సెన్సెక్స్, నిఫ్టీలో అశోక్ లేలాండ్, ప్రెస్టీజ్ ఎస్టేట్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, మదర్సన్, ఎల్ అండ్ టీ ÷నాన్స్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి . ఆయిల్ ఇండియా, నాల్కో, ఓఎన్‌జీసీ, కోల్ ఇండియా, సన్ ఫార్మ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1843 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 2473 పాయింట్ల లాభంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 92.55గా ఉంది.

# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

### దాదాపు నాలుగు వేల వరకు పెరిగిన తులం ధర

**హైదరాబాద్,ఏప్రిల్8(ఆర్‌ఎన్‌ఎ):** యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక పడడంతో పసిడి ప్రియులకు షాక్ ఇచ్చే విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,49,840 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,37,350 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 1,12,380 దగ్గర ట్రేడ్ అయింది. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం బుధవారం 24 క్యారెట్లపై 3,980 రూపాయలు.. 22 క్యారెట్లపై 3,650 రూపాయలు.. 18 క్యారెట్లపై 2,990 రూపాయలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్‌లో ఉదయం పది గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,53,820 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,41,000 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,15,370 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఈ రోజు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండిపై పది వేలు పెరిగి 2,65,000 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల వెండిపై వెయ్యి పెరిగి 26,500 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

# ఎన్నికల సంఘంతో టిఎంసి సమావేశం

### రసాభాసగా ముగిసిన భేటీ

**కోల్‌కతా,ఏప్రిల్8(ఆర్‌ఎన్‌ఎ):** బెంగాల్‌లో బుధవారం తృణమూల్ కాంగ్రెస్ బృందం–ఎన్నికల సంఘం మధ్య జరిగిన సమావేశంలో రసాభాస నెలకొంది. ఏడు నిమిషాల పాటు జరిగిన సమావేశం అనంతరం ఇరు వర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి. సమావేశం అనంతరం టీఎంసీ రాజ్యసభ ఎంపీ డెరెక్ మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాసిన లేఖను తాము ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు అందజేశామని పేర్కొన్నారు. అదేవిధంగా ఎన్నికల అధికారులకు భాజపాతో సంబంధాలున్న నిర్దిష్ట ఉదంతాలను ఆయన ముందు లేవనెత్తామన్నారు. దీంతో ఎన్నికల సంఘం అధిపతి ఆగ్రహంతో తమను సమావేశం నుంచి బయటకు వెళ్లిపొమ్మన్నారని ఆరోపించారు. మరోవైపు టీఎంసీ నేతల సమావేశంలో ఓ ఎంపీ అరుస్తూ గందరగోళం సృష్టించారని ఈసీ ఆరోపించింది. సీఈసీ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతున్న సమయంలో టీఎంసీ ఎంపీ ఇతర ఎన్నికల కమిషనర్లపై కేకలు వేస్తూ.. ఆయనను మాట్లాడకుండా అడ్డుకున్నారని తెలిపింది. బెంగాల్‌లో ఎటువంటి హింసాత్మక ఘటనలు, బెదిరింపులు, ప్రలోభాలు లేకుండా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. టీఎంసీ అధికారిక బృందంతో సమావేశం అనంతరం ఆ పార్టీకి ఎన్నికల సంఘం అల్టిమేటం జారీ చేసింది. ఎటువంటి హింసాత్మక ఘటనలు జరగకుండా ఎన్నికల నిర్వహణకు సహకరించాలని సూచించింది. ఓటింగ్ సమయంలో బూత్ క్యాప్చరింగ్, బూత్ జామింగ్ వంటి ఓటర్లకు అంతరాయం కలిగించే చట్టవిరుద్ధమైన చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించింది.

# పైలట్ శిక్షణకు వచ్చిన యువతిపై అత్యాచారం

### యువతిపై ట్రైనీ ఇన్‌స్ట్రక్టర్ పలుమార్లు అఘాయిత్యం
### ఫిర్యాదుతో నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,ఏప్రిల్8(ఆర్‌ఎన్‌ఎ):** బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. ఏవికన్స్ పైలెట్ శిక్షణ సంస్థలో శిక్షణ తీసుకుంటున్న యువతిపై ట్రైనీ ఇన్ స్పెక్టర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. అదే సంస్థలో శిక్షణ ఇన్స్ట్రక్టర్ గా పని చేస్తున్న కేరళకు చెందిన నసిముద్దీన్ యువతిపై అత్యాచారానికి పాల్పడ్డాడు . ఈ కేసులో నసీముద్దీన్ కు సహకరించిన దమ్మాయిగూడ కు చెందిన మరొక శిక్షణ ఇచ్చే ఇన్స్ట్రక్టర్ సల్మాన్. యువతి పై అత్యాచారం జరిపి వీడియోలు ఫోటోలు తీసుకుని పలుమార్లు బెదిరింపులకు పాల్పడ్డాడు నసీముద్దీన్. ట్రైనింగ్ కోసం వచ్చిన యువతిని మాయ మాటలతో లొంగ దీసుకున్న ట్రైనర్ నసిముద్దీన్. పలు మార్లు వేధింపులకు పాల్పడడంతో యువతి ట్రైనింగ్ ఆపేసింది. 2025 అత్యాచారం జరిగిన ప్రాంతం బేగంపేట పరిధిలో ఉండడం తో బేగంపేట పోలిస్ లకు ఫిర్యాదు చేసింది. జనవరి 2025 నుండి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డట్లు ఫిర్యాదులో బాధితురాలు పేర్కొన్నది.

# వనపర్తిలో హరీష్ రావు సభకు అనుమతి రద్దు

### హైకోర్టుకు వెళతామన్నా మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్8(ఆర్‌ఎన్‌ఎ):** కాంగ్రెస్ సర్కార్ ప్రజాపాలనలో అప్రజాస్వామిక విధానాలు కొనసాగుతున్నాయని బిఆర్‌ఎస్ నేతలు మండిపడుతున్నారు. పరిగి రైతుల పరామర్శకు వెళ్లి బీఆర్‌ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలను అక్రమ అరెస్టు చేసిన సర్కార్.. వనపర్తిలో హరీశ్‌రావు బహిరంగ సభకు అనుమతులను రద్దు చేసింది. వనపర్తి నియోజకవర్గం రేవల్లి మండలంలో గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి వ్యతిరేకంగా గత 100 రోజులుగా రైతులు దీక్షలు చేస్తున్నారు. వారికి మద్దతుగా ఈ నెల 9వ తేదీన హరీశ్‌రావు బహిరంగ సభను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు సమావేశానికి అనుమతి ఇవ్వాలని పోలీసులను కోరారు. ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో రైతులు, బీఆర్‌ఎస్ శ్రేణులు సభ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ అకస్మాత్తుగా గతంలో ఇచ్చిన అనుమతులను ప్రభుత్వం రద్దు చేసింది. హరీశ్‌రావు సభకు అనుమతులు రద్దు చేయడంపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టుకు వెళ్లి సభకు అనుమతులు తెచ్చుకుంటామని తెలిపారు. ప్రజలు, రైతాంగం తరఫున ప్రశ్నిస్తున్న ప్రతిపక్షం గొంతు నొక్కేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ పార్టీకి ఉద్యమాలు కొత్త కాదని తెలిపారు. తాము కేసులు, బెదిరింపులకు భయపడితే ఈ తెలంగాణ వచ్చేది కాదని స్పష్టం చేశారు.

# కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు

### సరైన మెయింటెనెన్స్ లేకుండా చేస్తే ఎలా?... మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

**హైదరాబాద్,ఏప్రిల్8(ఆర్‌ఎన్‌ఎ):** కాళేశ్వరానికి సంబంధించి భారీ నీటిపారుదల మోటార్లను ధ్వంసం చేసే కుట్ర సాగుతోందంటూ కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలా చేస్తే వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్, మోటార్స్ పాడయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకే ఉద్దేశపూర్వకంగా మోటార్లను పాడు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ



పాలనాపరమైన నిర్లక్ష్యమా లేక కావాలనే చేస్తున్న కుట్రనా అని నిలదీశారు.

భారీ మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవి, పదే పదే ఆపితే తీవ్ర నష్టం తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయమని మండిపడ్డారు. చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12 లలో మోటార్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. తక్షణమే మోటార్లను పదే పదే ఆన్, ఆఫ్ చేసే అశాస్త్రీయ విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారం, డిజైన్ కు అనుగుణంగా నిరంతరాయంగా పంపులు నడిపించాలని తెలిపారు. మీ రాజకీయాల కోసం తెలంగాణ రైతుల జీవనాడి అయిన ప్రాజెక్టులతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు.

# షాంపూలో ఇది కలిపి రాస్తే జుట్టు రాలకుండా ఒత్తుగా,పొడవుగా...




జుట్టు అందంగా,పొడవుగా పెరగటానికి మరియు తెల్లజుట్టు నల్లగా మారటానికి ఖరీదైన ప్రొడక్ట్స్ వాడవలసిన అవసరం లేదు. ఈ చిట్కా ఫాలో అయితే మంచి ఫలితం ఉంటుంది. పొయ్యి మీద గిన్నె పెట్టి ఒక గ్లాసు నీటిని వేసి ఒక స్పూన్ టీ పొడి వేయాలి. ఆ తర్వాత అర స్పూన్ మెంతులు వేయాలి. .ఐదు నుంచి ఏడు నిమిషాల పాటు మరిగించి ఆ నీటిని వడకట్టాలి. ఈ నీరు కాస్త చల్లారాక ఒక స్పూన్ ఆముదం కలపాలి. ఆ తర్వాత దీనిలో షాంపూ కలిపి జుట్టుకి అప్లై చేస్తూ తల స్నానం చేయాలి.

ఈ విధంగా వారంలో రెండు సార్లు చేస్తూ ఉంటే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. టీ పొడి తలమీద చర్మానికి రక్తప్రవాహాన్ని పెంచి




జుట్టు పెరగడానికి ఉద్దీపనగా పనిచేసి జుట్టు పెరగడానికి సహాయపడుతుంది. మెంతులు చుండ్రు, జుట్టు రాలడం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఆముదం కూడా రక్త ప్రసరణను పెంచి జుట్టు కుదుళ్లు బలంగా చేస్తుంది. అలాగే జుట్టు తేమను కోల్పోకుండా మృదువుగా మెరిసేలా చేస్తుంది. ఆముదంను పూర్వ కాలం నుండి జుట్టు సంరక్షణలో వాడుతున్నారు. ఇంటి చిట్కాలు చాలా బాగా హెల్ప్ చేస్తాయి. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా జుట్టు రాలకుండా ఒత్తుగా పెరగటానికి ఇప్పుడు చెప్పిన చిట్కా చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది. కాస్త ఓపిక, సమయాన్ని కేటాయిస్తే సరిపోతుంది. మెంతులను కూడా పూర్వ కాలం నుండి జుట్టు సంరక్షణలో ఉపయోగిస్తున్నారు.

# ఆమ్లాతో మొటిమలకు ఈజీగా చెక్ పెట్టొచ్చు?



ఉసిరికాయ ఇంకా బొప్పాయితో తయారు చేసిన మాస్క్ ని కనుక వేసుకుంటే ఆ ఫేస్ మాస్క్ చర్మ రంధ్రాల లోతుల్లోని మురికిని బయటకు పంపి ఇక చర్మాన్ని తెల్లగా మారుస్తుంది. ఈ మాస్క్ చేయడానికి, ఒక గిన్నెలో 2 టేబుల్ స్పూన్ల జామకాయ రసం ఇంకా అలాగే 2 టేబుల్ స్పూన్ల బొప్పాయి గుజ్జుని తీసుకోండి. ఆ తర్వాత దీన్ని ముఖానికి పట్టించి ఒక 20 నిమిషాల పాటు నాననివ్వాలి. ఇక ఆ తర్వాత చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి. ఇలా రోజు విడిచి రోజు 2 వారాల పాటుదాకా కొనసాగిస్తే చర్మంలో మొటిమలు తగ్గి ఇక మంచి మార్పును చూడవచ్చు.ఇక ఉసిరికాయలో యాంటీ డార్కనింగ్ గుణాలు అనేవి ఉన్నాయి. కాబట్టి ఎండలో ఎక్కువగా ఉండే వారికి ఈ మాస్క్ బాగా సరిపోతుంది. ఇక ఈ మాస్క్ చేయడానికి, ఒక గిన్నెలో 2 టేబుల్ స్పూన్ల ఉసిరికాయ పొడి ఇంకా అలాగే ఒక టేబుల్ స్పూన్ పెరుగు ఇంకా ఒక టీస్పూన్ తేనె తీసుకుని బాగా కలపాలి. తర్వాత దీన్ని ముఖానికి బాగా పట్టించి 20 నిమిషాల పాటు నానబెట్టి తర్వాత చల్లటి నీటితో ముఖం శుభ్రంగా కడుక్కోవాలి. ఇక మీకు చాలా మొటిమలు ఇంకా అలాగే తరచుగా మోటిమలు నుండి చీము వచ్చినట్లయితే, ఈ ముసుగు భ్రాంతులు అనేవి కలిగించవచ్చు. ఇక ఈ మాస్క్ చేయడానికి, ఒక గిన్నెలో 3 టేబుల్ స్పూన్ల ఉసిరికాయ పొడి, ఒక టీస్పూన్ పసుపు ఇంకా అలాగే 2 టేబుల్ స్పూన్ల నిమ్మరసం కలిపి, ముఖానికి బాగా అప్లై చేసి ఒక 20 నిమిషాలు నానబెట్టి,ఇక ఆపై గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోండి.ఇక మీ ముఖం మీద చాలా మురికి ఉన్నట్లుగా ఉందా? అలా అయితే ఈ ఉసిరికాయ స్క్రబ్ మీకు చక్కటి మార్పుని ఇస్తుంది. ముఖ్యంగా ఈ స్క్రబ్ అసలు మొటిమలు అనేవి రాకుండా చేస్తుంది. ఈ స్క్రబ్ చేయడానికి కొద్దిగా ఉసిరికాయ పొడి ఇంకా అలాగే కొద్దిగా పంచదార రోజ్ వాటర్ కలిపి పేస్ట్ లా చేసి ముఖానికి బాగా అప్లై చేసి కాసేపు మెత్తగా రుద్దాలి. ఆ తర్వాత చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి.అప్పుడు వెంటనే మొటిమలు తగ్గిపోతాయి.

# పండ్లపై స్టిక్కర్లు ఎందుకు వేస్తారో తెలుసా?



మనం చీరలు, సామాన్లు, వాటర్ బాటిల్స్ ఏమైనా కొన్నా వాటిపైన స్టిక్కర్లు వేస్తుంటారు. అదేవిధంగా పండ్లపై కూడా స్టిక్కర్లు వేస్తుంటారు. ఆ స్టిక్కర్ల మీద క్యూ ఆర్ కోడ్, దాని ధర, కోడ్ నంబర్లు కూడా ఉంటాయి. ఎక్కువగా ఆపిల్స్, బత్తాయి, కివి వంటి పండ్ల మీద స్టిక్కర్లు ఉంటాయి. ఇవి వేరే ప్రదేశాల నుండి రావడం వలన ఇవి తినడం వలన మనకు మంచిది అని అనుకుంటారు. వాటిని ఎక్కువగా కొని తింటూ ఉంటారు. స్టిక్కర్ల పైన మూడు లేదా నాలుగు నంబర్లు ఉంటె సహజసిద్ధమైన ఎరువులు, కృత్రిమ రసాయనాలు రెండింటిని ఉపయోగించి పండించిన పండ్లు అని అర్ధం. ఆ స్టిక్కర్ల పైన ఐదు అంకెల సంఖ్య ఉండి తొమ్మిది అంకెతో మొదలవుతూ ఉంటె ఆ పండ్లని సేంద్రీయ ఎరువులతో, సహజ సిద్ధమైన పద్దతులతో పండించినట్లు అర్ధం. ఇవి చాలా సురక్షితమైనవి వాటిని తినడం వలన మన మన ఆరోగ్యానికి కూడా మంచిది. పండ్ల మీద ఉండే స్టిక్కర్ల మీద ఐదు అంకెల సంఖ్య ఉండి దాని మీద ఎనిమిదితో మొదలయితే జన్యుపరంగా సవరించినట్లు, జన్యుమార్పిడి చేసిన పండ్లు అని అర్ధం. వాటిని తింటే మన ఆరోగ్యానికి మంచిది కాదు. కాబట్టి అలా ఉన్న పండ్లను కొనడం తినకపోవడం మంచిది కాదు. కానీ మన దేశంలో మాత్రం చాలా మంది ఎలా పడితే అలా స్టిక్కర్లను పండ్ల మీద అతికించి విరివిగా వాడుతున్నారు. అవి నకిలీవా లేదా మంచివా అనేది తెలుసుకోవడం చాలా కష్టం. కానీ స్టిక్కర్స్ ఉన్నాయి కదా అవి మంచివేమో అని మనం ఫీల్ అయి కొనేస్తామని చాలామంది ఈ మధ్య స్టిక్కర్స్ అతికిస్తున్నారు పండ్లకు. కొన్ని ఫ్రూట్స్ మీద మాత్రం కంపెనీ లోగోలు ఉన్న స్టిక్కర్స్ వేస్తారు. ఇలాంటివి ఇంపోర్టెడ్ పండ్లని అర్ధం.

# యూరియా యాప్ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు

యూరియాను శాస్త్రీయంగా వాడాలి.... అధిక వాడకం వల్ల భూసారం తగ్గిపోతుంది

మంత్రి తుమ్మల



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (ఆర్ఎన్ఎ):** దేశంలోనే అధికంగా యూరియా వాడుతున్న రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఉందని, ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు యూరియాను అధికంగా వినియోగించవద్దని కోరారు. యూరియాను అధికంగా వాడటం వల్ల, నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు, రానురాను దిగుబడులు కూడా తగ్గుతాయని, చీడ పీడల సమస్యలు పెరుగుతాయని తెలిపారు. ఇప్పుడు పంటల కోతల సమయం వచ్చిందని, రైతులు కోతల అనంతరం వచ్చే పంట వ్యర్థాలను కాల్చవద్దని అన్నారు. పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా.. ఈ రోజు నిర్వహించి రైతునేస్తం కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి సచివాలయం నుండి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడిన మంత్రిగారు.. యూరియా యాప్ మరియు యూరియా వినియోగం వంటి అంశాలపై రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతునేస్తం కార్యక్రమంలో రైతులు అధికంగా పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. యూరియా యాప్ పై రైతుల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. యూరియా యాప్ తో లైన్లలో నిలబడే బాధ తప్పిందని, ఇంట్లో నుంచే యూరియాను బుక్ చేసుకోని, ఉచిత సమయంలో తెచ్చుకునేందుకు వీలు కలిగిందని, దీంతో సమయం వృథా కాకుండా ఉందని రైతులు యూరియా యాప్ ని కొనియాడారు. భవిష్యత్తులో కూడా యూరియా యాప్ తోనే యూరియా అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని రైతులు కోరారు. రైతుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని, రైతుల అభిప్రాయాల మేరకే ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రిగారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధిక యూరియా వాడకం ద్వారా వచ్చే అనర్థాలను రైతులకు మంత్రి వివరించారు. రైతులు తాము పండించే అన్ని పంటలలో పామాయిల్ పంటను కూడా వేయవచ్చని, పామాయిల్ పంటను వేసి కూడా వరి, పత్తి, మొక్కజొన్న లాంటి పంటలు పండించుకోవచ్చని రైతులకు వివరించారు. రైతులందరు పామాయిల్ పంటను వేసినట్లయితే స్థిరమైన అధిక ఆదాయం పొందే వీలుంటుందని అన్నారు. సచివాలయంలో హుజురాబాద్ మున్సిపల్ ఛైర్మన్ మరియు కౌన్సిలర్లు, సర్పంచ్ లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రతిపాదించిన డంపింగ్ యార్డు పనులను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ పాల్గొన్నారు.

# అడ్డదారుల్లో ధాన్యాన్ని తరలిస్తే ఉపేక్షించం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరిక


**సూర్యాపేట,ఏప్రిల్8(ఆర్ఎన్ఎ):** అడ్డదారుల్లో ధాన్యాన్ని తరలిస్తే ఉపేక్షించేది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర సరిహద్దుల్లో ధాన్యం ఎగుమతులు, దిగుమతులపై కట్టుదిట్టమైన నిఘా ఉంచామని స్పష్టం చేశారు. ఈ రబీ సీజన్లో 148 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి ఉందని తెలిపారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు తమ ప్రభుత్వం సన్నద్ధమైందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8,251 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. అందుబాటులో 16 కోట్ల గన్నీ బ్యాగులు ఉన్నాయని తెలిపారు. అంతకుముందు హుజూర్ నగర్ రామస్వామి గట్టు సమీపంలో ఐటీ కాలేజీతో పాటు మోడల్ కాలనీ పనులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో 116 ఎకరాల్లో నిర్మిస్తున్న 2,160 సింగిల్ బెడ్రూమ్ ఇళ్ల మోడల్ కాలనీ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తాయని చెప్పుకొచ్చారు. కాలనీ నిర్మాణానికి రూ.125 కోట్లు ఖర్చు, అదనంగా రూ.20 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, ఎలాంటి పైరవీలకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే నేరుగా ఫిర్యాదు చేయాలని సూచించారు. మొదటి విడతలో 1500 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ నెలాఖరులో మోడల్ కాలనీ ప్రారంభోత్సవం జరుగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# మరింత పటిష్టంగా కాలేజీ విద్య

రీ ఒరియెంటేషన్ చేయాలి... డిమాండ్ ఉన్న కోర్సులపై దృష్టి సారించాలి.... యూనివర్సిటీల ర్యాంకింగులు పెరగాల్సిందే


ప్రజలకు చేరువగా ప్రభుత్వ పథకాలు... అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి,ఏప్రిల్8(ఆర్ఎన్ఎ):** కాలేజీ విద్యను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కాలేజీ విద్యను రీ-ఓరియేంటేషన్ చేయాల్సి ఉందని తెలిపారు. ఈ మేరకు అధ్యయనం చేయాలని, యూనివర్సిటీలతో నిత్యం అనుసంధానం చేసుకోవాలని సూచించారు. మంగళవారం ఆర్టీజీస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...ట్రెడిషన్ కోర్సులతో పాటు డిమాండ్ ఉన్న కోర్సులను, కొత్త కరిక్యులాన్ని ప్రవేశపెట్టేలా కసరత్తు చేయాలని నిర్దేశించారు. ఈ మేరకు కరికుల్యాన్ని రీ-స్ట్రక్చర్ చేసేలా చూడాలన్నారు. అలాగే యూనివర్సిటీల ర్యాంకింగులు కూడా మరింతగా పెరగాల్సి ఉందన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పథకాలు, కార్యక్రమాలను పక్కా ప్రణాళికలతో అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశంచేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు.. సంతృప్తి కలిగించే రీతిలో సేవలు అందించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. నిర్దేశిరచుకున్న లక్ష్యాలను చేరుకునే విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆదేశించారు. ఈ ఏడాదిలో మరోసారి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఆ దిశగా గృహ నిర్మాణ శాఖ వేగంగా పనిచేయలని మార్గనిర్దేశర చేశారు. టిడ్కో ఇళ్లు కాకుండానే మరో 5 లక్షలకు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసే విషయంలో ఎక్కడా ఆలస్యం కాకూడదని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా తాము ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. లబ్దిదారుల్లో సంతోషం వ్యక్తమవుతోందని.. ఇది కొనసాగాలని అన్నారు. ఇళ్ల నిర్మాణంతోపాటు ఇంటి స్థలాల పంపిణీ పక్రియను వీలైనంత త్వరగా



ప్రారంభించాలని సూచించారు. సుమారు 2 లక్షల మంది ఇళ్ల స్థలాలు కోరినట్లు సర్వేలో తేలిందన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాన్ని ఎంత వేగంగా చేపడుతున్నారో.. ఇళ్ల స్థలాల పంపిణీని కూడా అదే స్థాయిలో చేపట్టేలా ప్రణాళికలు సిద్దం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ఇక వర్షాకాలంలో ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇసుకను ఉచితంగా ఇస్తున్నామని.. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని వదులుకుంటున్నామన్నారు. రీచుల వద్ద, స్టాక్ యార్డుల వద్ద రవాణా పేరుతో కానీ... ఇతర పేర్లతో ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడానికి వీల్లేదని హుకుం జారీ చేశారు. ఈ విషయంపై పటిష్ఠ నిఘా పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీతోపాటు... మిగిలిన యూనివర్సిటీలు కూడా ర్యాకింగులను మరింతగా పెంచుకోవాల్సి ఉందని సూచించారు. ఇదే సందర్భంగా హయ్యర్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్ కూడా మరింత యాక్టివ్గా ఉండాలని.. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు కృషి చేయాలని నిర్దేశించారు. మధ్యాహ్న భోజన పథకం విషయంలో ఎలాంటి ఫిర్యాదులు కానీ... విమర్శలు కానీ రాకూడదన్నారు. శాప్ విభాగం తన యాక్టివిటీని మరింత పెంచుకోవాలని సూచించారు. 5కే రన్ వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజల్లో, యువతలో ఆరోగ్య రక్షణ పట్ల అవగాహన కల్పించేలా శాప్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని.. ప్రజలకు వీటిపై అవగాహన కల్పించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్ వల్ల ఎక్కువ ప్రమాదాలు, మరణాలు జరుగుతున్నాయని.. ఇలాంటి వాటిని నివారించాలని ఆదేశించారు. కఠినంగా నిబంధనలు అమలు చేయడానికంటే ముందు... ప్రజలను ఎడ్యుకేట్ చేయాలని సూచించారు. హెల్మెట్ వల్ల ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తమ కోసమేననేది ప్రజలు అర్థం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. విద్యుత్, కేబుల్ తీగలు కిందకు వేలాడుతున్న కారణంగా అగ్ని ప్రమాదాలు జరిగి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని.. ఇలాంటివి ఇకపై జరగడానికి వీల్లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పిడుగు పాటుకు ప్రజల ప్రాణాలు పోకూడదనే ముందస్తుగా అలెర్ట్ మెసేజ్‌లు పంపిస్తున్నామని...అయినా అక్కడక్కడా మరణాలు సంభవిస్తున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. టెక్నాలజీని వినియోగిస్తున్నామని... కానీ ప్రజల్లో దానిపై అవగాహన కలిగించేలా చేయకుంటే ఏం ఉపయోగం...? ఉంటుందని అన్నారు. ఫోన్లల్లో మెసేజీలు పెట్టడమే కాదని... క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బందిని అలర్ట్ చేయాలని సూచించారు. అలాగే ఫలానా టవర్ లోకేషన్ పరిధిలో పిడుగులు పడే ప్రమాదం ఉందని నెట్‌వర్క్ ద్వారా ప్రజలకు తెలియచేసేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్ష అనంతరం ఆర్టీజీఎస్ రూపొందించిన అవేర్2.0 మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అగ్నిమాపక శాఖ నూతన వాహనాలు, పరికరాలను అమరావతి పరేడ్ గ్రౌండ్ నుంచి జెండా ఊపి సీఎం చంద్రబాబు ప్రారంభించారు. రూ.252.93 కోట్లతో అగ్నిమాపక శాఖ ఆధునీకీకరణ చేశారని.. ఇందులో భాగంగా రూ.33.25 కోట్ల విలువైన వాహనాలు, వివిధ పరికరాలు అందుబాటులోకి ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. రూ.18 కోట్ల వ్యయంతో తొలిదశలో 25 అధునాతన అగ్నిమాపక శకటాలను ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. రూ.10 కోట్ల వ్యయంతో హై ప్రెషర్ పంప్‌లు కలిగిన 40 క్విక్ రెస్పాన్స్ వాహనాలను, రూ.2.49 కోట్లతో 50 ఇన్ ఫ్లేటబుల్ రబ్బర్ బోట్లు, రూ.2.08 కోట్లతో 30 బీఏ సెట్ కంప్రెసర్లను ప్రభుత్వం కొనుగోలు చేసిందని చెప్పారు. పరికరాలు, వాహనాల గురించి ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. కేంద్ర నిధులను సమర్థంగా వినియోగించుకున్న అధికారులను సీఎం అభినందించారు. ప్రజల ప్రాణాలు కాపాడటానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. రాజధానితో పాటు ఇప్పుడు ప్రధాన నగరాల్లో హై రైజ్డ్ బిల్డింగ్‌లు నిర్మాణం అవుతున్నాయని.. వాటికి అనుగుణంగా అగ్నిమాపక శాఖ అన్ని విధాలా ఆధునిక పరికరాలు సమకూర్చుకోవాలని మార్గనిర్దేశర చేశారు. గతంలో అగ్నిమాపక విభాగంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేవాళ్లమని...ఇప్పుడు మళ్లీ ఆ స్థాయికి రావాలని ఆకాంక్షించారు. విపత్తుల సమయంలో పొరుగు రాష్ట్రాలకు సహాయం చేసిన చరిత్ర ఉందని ప్రస్తావించారు. అన్ని సవాళ్లను అధిగమించి కేంద్ర పథకాలను, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుని బలోపేతం అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, అగ్నిమాపక శాఖ డీజీ పీవీ రమణ, హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్, పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# సీతారామంలో చేసిన అన్యాయానికి బదులు





బాలీవుడ్ భామ మృణాల్ ఠాకూర్ తన కెరీర్లో ఎన్ని సినిమాలైనా చేయనీ.. సీతారామం చిత్రంలో ఆమె పోషించిన సీతామాలక్ష్మి పాత్ర మాత్రం చాలా చాలా స్పెషల్. అదొక కల్పిత పాత్ర అయినా.. ఆమె సినిమాలో మాత్రమే సీతామాలక్ష్మి అయినా.. నిజంగా అలాంటి ఓ అమ్మాయి ఉన్నట్లు, రామ్ దూరం కావడంతో ఆమెకు తీవ్ర అన్యాయం జరిగినట్లు ఫీలైపోతుంటారు జనం.లె జెండరీ డైరెక్టర్ రాఘవేంద్రరావు సైతం.. ఒక సందర్భంలో రామ్, సీత దూరం కావడం గురించి బాధ పడుతూ, ఈ సినిమాకు సీక్వెల్ తీసి ఇద్దరినీ కలిపేయండని ఈ చిత్ర బృందాన్ని కోరడం గమనార్హం. తాజాగా సీతారామంలో ఆర్మీ మేజర్ విష్ణు శర్మగా కీలక పాత్ర చేసిన సుమంత్.. ఆ సినిమాలో సీతామాలక్ష్మికి చేసిన అన్యాయానికి గాను మృణాల్ ఠాకూర్‌కు స్టేజ్ మీది నుంచి సారీ చెప్పాడు. మృణాల్ కథానాయికగా నటించిన డెకాయిట్ సినిమా ప్రి రిలీజ్ ఈవెంట్‌కు అతిథిగా వచ్చిన సుమంత్.. సీతారామం ప్రస్తావన తెచ్చాడు. ఆ సినిమాలో రామ్‌ను దూరం చేసినందుకు గాను తాను సీతకు క్షమాపణలు చెప్పానని.. ఆ నేపథ్యంలో ఒక సన్నివేశం తీశారని.. కానీ ఎడిటింగ్‌లో భాగంగా, తప్పనిసరి పరిస్థితుల్లో ఆ సన్నివేశం తీసేశారని సుమంత్ వెల్లడించాడు. కాబట్టి ఆ సినిమాలో సీతకు క్షమాపణలు చెప్పలేకపోయినందుకు.. ఇప్పుడు ఈ స్టేజ్ మీది నుంచి సీతకు మనస్ఫూర్తిగా సారీ చెబుతున్నానని సుమంత్ వ్యాఖ్యానించాడు. అంతే కాక.. సీతారామంలో చేసిన అన్యాయానికి బదులుగా తన చెల్లెలు సుప్రియ ప్రొడ్యూస్ చేసిన డెకాయిట్ మూవీలో మృణాల్‌కు అవకాశం ఇప్పించానని కూడా సుమంత్ వ్యాఖ్యానించాడు. సీతారామం లాగే డెకాయిట్ సైతం మృణాల్ కెరీర్లో మైల్‌స్టోన్ మూవీగా నిలుస్తుందని సుమంత్ ధీమా వ్యక్తం చేశాడు. ఇక తన చెల్లెలు సుప్రియ గురించి మాట్లాడుతూ.. ఆమెను అందరూ వైలెంట్ ప్రొడ్యూసర్ అనుకుంటారని.. కానీ అది నిజం కాదని, ఆమె మనసు వెన్న అని సుమంత్ పేర్కొన్నాడు. డెకాయిట్ ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే.





# అల్లరి నరేష్.. ఇప్పుడు ఇలా..



ఒకప్పుడు తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించి, ప్రతి ఇంట్లోనూ అభిమానులను సంపాదించుకున్న నటుడు అల్లరి నరేష్. తన తొలి చిత్రం 'అల్లరి' సర్ప్రైజ్ హిట్ అయి, తన ఇంటి పేరుగా మారిపోయింది. తర్వాత ఎన్నో కామెడీ సినిమాలతో అతను అలరించాడు. ఒక దశాబ్దం పాటు నరేష్‌కు ఎదురే లేకపోయింది. నరేష్ సినిమాలంటే కడుపుబ్బ నవ్వుకోవచ్చని అన్ని వర్గాల ప్రేక్షకులూ థియేటర్లకు వెళ్లేవాళ్లు. తన ఫ్లాప్ సినిమాలు కూడా డబ్బులు తెచ్చిపెట్టేవి. నిర్మాతల పాలిట కల్ప తరువులా ఉండేవాడు నరేష్. తనతో సినిమా తీస్తే మినిమం గ్యారెంటీ అన్నట్లుండేది. కానీ ఒక దశ దాటాక తన కామెడీ సినిమాలు జనాలకు మొహం మొత్తేయడం మొదలుపెట్టింది. దీంతో వరుస ఫ్లాపులు ఎదురై కామెడీనే వదిలేయాల్సిన పరిస్థితి తలెత్తింది. కొన్నేళ్ల ముందు రూటు మార్చి 'నాంది' రూపంలో పూర్తి సీరియస్ మూవీ చేశాడు నరేష్. అది మంచి ఫలితాన్నందుకుంది కానీ.. తర్వాత చేసిన ఈ తరహా సినిమాలేవీ ఫలితాన్నివ్వలేదు. ఉగ్రం, ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం, ఆ ఒక్కటీ అడక్కు, 12 ఏ రైల్వే కాలనీ.. ఇలా ప్రతి సినిమా ఫ్లాపే అయింది. దీంతో ఇప్పుడు ఏం చేయాలో పాలుపోని స్థితికి చేరుకున్నాడు అల్లరోడు. తన చివరి సినిమా 'ఆల్కహాల్' విడుదలకే నోచుకోకుండా పక్కన పడిపోయింది. దాని సంగతేమో తేల్చకుండా నరేష్ కొత్త సినిమాను మొదలుపెట్టాడు. ఆ చిత్రమే.. కనకదుర్గ. ఈసారి సక్సెస్ కోసం నరేష్ ఇంకో రూట్లోకి వెళ్తున్నాడు. టైటిల్‌కు తగ్గట్లే ఇది భక్తి రస చిత్రమట. నరేష్ నుంచి ఇలాంటి సినిమాను అస్సలు ఊహించలేం. కానీ ఇప్పుడు దేవుడు వెర్సస్ దుష్టశక్తి అంటే జనం ఊగిపోతున్నారని ఈ రూట్లోకి వెళ్తున్నట్లుంది. ఈ చిత్రానికి సీనియర్ రైటర్ బీవీఎస్ రవి కథ అందించడం విశేషం. చిత్ర నిర్మాతల్లో కూడా ఆయనొకరు. సత్యదేవ్‌తో '47 డేస్' అనే సినిమా, నరేష్ అగస్త్యతో 'వికటకవి' అనే వెబ్ సిరీస్ తీసిన ప్రదీప్ మద్దాలి ఈ చిత్రానికి దర్శకుడు. కాజల్ చౌదరి అనే కొత్తమ్మాయి కథానాయికగా నటిస్తోంది. మరి ఈ ప్రయత్నమైనా అల్లరి నరేష్‌కు విజయాన్నిస్తుందేమో చూడాలి.

# 'వారణాసి' ట్రాక్‌లోనే ఉన్నట్లే..

ఇప్పుడు ఇండియన్ సినిమాలో తెరకెక్కుతున్న చిత్రాల్లో మోస్ట్ అవైటెడ్ అంటే.. 'వారణాసి'నే. ఎన్నడూ లేని విధంగా ఒక ఇండియన్ సినిమా కోసం హాలీవుడ్ ప్రముఖులు కూడా ఎదురు చూడడం ఈ చిత్రానికే జరుగుతోంది. 'ఆర్ఆర్ఆర్'తో ఇంటర్నేషనల్ ఆడియన్స్‌ను మెప్పించడం ద్వారా తన కొత్త చిత్రంపై వాళ్లూ అంచనాలు పెట్టుకునేలా చేశాడు రాజమౌళి. రామాయణ గాథ జరిగిన త్రేతాయుగానికి.. భవిష్యత్ కాలమానానికి.. ఇంకా అనేక అంశాలకు ముడిపెడుతూ వెండితెరపై ఒక అద్భుతాన్ని ఆవిష్కరించేలా ఉన్నాడు జక్కన్న. ఇలాంటి భారీ చిత్రంలో విలన్ పాత్ర చేసే అవకాశం మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌ను వరించింది. ఈ చిత్రంలో అతను కుంభా అనే పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. గత ఏడాది రిలీజ్ చేసిన తన ఫస్ట్ లుక్ మిశ్రమ స్పందన తెచ్చుకున్నప్పటికీ.. రాజమౌళి ఈ పాత్రను ఆషామాషీగా తీర్చిదిద్ది ఉండడనే భావిస్తున్నారు. ఈ సినిమా విడుదలకు ఏడాది సమయం ఉండగానే పృథ్వీరాజ్ పాత్రకు సంబంధించి చిత్రీకరణ పూర్తి కావడం విశేషం. ఈ విషయాన్ని స్వయంగా పృథ్వీరాజే ఇన్‌స్టాగ్రామ్ పోస్టు ద్వారా వెల్లడించాడు. తన పాత్రకు సంబంధించిన షెడ్యూల్ పూర్తయిందని వెల్లడించిన పృథ్వీరాజ్.. ఇక తాను చీట్ మీల్ తినడానికి సమయం ఆసన్నమైందంటూ ఈ చిత్ర నిర్మాత కేఎల్ నారాయణ ఏర్పాటు చేసిన విందుకు సంబంధించిన ఫొటోను షేర్ చేసి ఆయనకు థ్యాంక్స్ చెప్పాడు. పృథ్వీరాజ్ ఇచ్చిన అప్‌డేట్.. 'వారణాసి' రిలీజ్ డేట్ అందుకునేలా ట్రాక్‌లోనే ఉందనడానికి ఇండికేషన్‌లా భావించవచ్చు. 'వారణాసి' భారీగా విజువల్ ఎఫెక్ట్స్‌తో ముడిపడ్డ చిత్రం.






కాబట్టి పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలకు చాలా టైం పడుతుంది. ఈ పాటికే వీఎఫెక్స్ పని మొదలు కాగా.. వాటిని సమయానికి ఒక కొలిక్కి తేవాలటే, మిగతా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలనీ ప్లాన్ ప్రకారం నడవాలి అంటే.. సినిమా విడుదలకు కనీసం ఆరు నెలల ముందు షూట్ మొత్తం పూర్తి చేసి ఉండాలి. ఆ లక్ష్యం దిశగా పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తున్నాడు జక్కన్న. ఈ ఏడాది ఆగస్టుకల్లా షూట్ పూర్తి కావచ్చని అంచనా వేస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న 'వారణాసి' విడుదల కానున్న సంగతి తెలిసిందే.




# బిజినెస్ న్యూస్



## సీజ్ ఫైర్ ఎఫెక్ట్.. 15 లక్షల కోట్లు పెరిగిన మదుపర్ల సంపద

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. ఇరాన్‌-అమెరికా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడం, అంతర్జాతీయంగా చమురు ధరలు అమాంతం పడిపోవడంతో సూచీలు (రాశీఎం మీఖీతీనివ్) దూసుకెళ్లాయి. సెన్సెక్స్ ఏకంగా 2900 పాయింట్లకు పైగా ఎగబాకగా.. నిఫ్టీ ఓ దశలో 24 వేల మార్కును తాకింది. చివరికి 24వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచింది. దీంతో మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.15 లక్షల కోట్లు పెరిగి రూ.445 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాల నేపథ్యంలో సెన్సెక్స్ ఉదయం 77,290.63 వద్ద (క్రితం ముగింపు 74,616.58) భారీ లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అవే లాభాలు కొనసాగాయి. ఇంట్రాడేలో 77,627.15 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2946.32 పాయింట్ల లాభంతో 77,562.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 24,025.15 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 873.70 పాయింట్ల లాభంతో 23,995.45 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 92.59గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ స్టాక్స్ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. ఇండిగో టాప్ గెయినర్‌గా నిలిచింది. ఎటర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ పోర్ట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతీ, అల్ట్రాటెక్ సిమెంట్, టైటాన్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్అండ్‌టీ, ఇండిగో స్టాక్స్ 5 నుంచి 8 శాతం మేర లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 94 డాలర్ల వద్ద



కొనసగుతుండగా.. బంగారం 4788 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అటు ఆసియా-పసిఫిక్ మార్కెట్లు కూడా బుధవారం లాభాల్లో కొనసాగుతున్నాయి. దక్షిణ కొరియా కోస్పి 6 శాతానికి పైగా పెరిగింది. జపాన్ నిక్కీ 5శాతం, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 3 శాతం మేర పెరిగాయి. అమెరికా మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిశాయి.

మార్కెట్ల ర్యాలీకి కారణాలివే..

ఇరాన్‌-అమెరికా మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొలిక్కి వచ్చే అవకాశం ఉందన్న అంచనాలను మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చాయి.

ఇటీవల 95 డాలర్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన రూపాయి ఆర్‌బీఐ చర్యలతో కోలుకుంది. నేటి ట్రేడింగ్‌లో 47 పైసలు పెరిగి 92.59కు చేరుకుంది.

ట్రంప్ సీజ్‌ఫైర్‌తో అంతర్జాతీయంగా చమురు ధరలు భారీగా దిగొచ్చాయి. బ్రెంట్ క్రూడ్ ధర ఈ ఒక్క రోజే దాదాపు 16 శాతం తగ్గి 95.06కు పడిపోయింది. యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియెట్ క్రూడ్ దాదాపు 20 శాతం తగ్గింది.

వృద్ధికి ఆటంకాలు, ద్రవ్యోల్బణ భయాలు ఉన్నప్పటికీ ఆర్‌బీఐ కీలక వడ్డీరేట్లను పెంచకుండా ఉండటం కూడా స్టాక్ మార్కెట్లకు కలిసొచ్చింది.

## అమెజాన్‌లో మళ్లీ 14వేల లేఆఫ్‌లు..



ఇంటర్నెట్ డెస్క్: ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి పెద్దఎత్తున ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది వచ్చే నెలలో దాదాపు 14వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ఆసియా బిజినెస్ అవుట్‌లుక్ వెల్లడించింది. మేలో చేపట్టనున్న ఈ తొలగింపుల్లో అమెజాన్ వెబ్ సర్వీసెస్, రిటైల్‌తో పాటు మానవ వనరుల విభాగాలలోని ఉద్యోగులపై ప్రభావం పడనుందని నివేదికలు తెలిపాయి. అయితే ఈ విషయంపై అమెజాన్ ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. 2025 చివరి నాటికి అమెజాన్ 14వేల ఉద్యోగులను తొలగించగా.. ఈ ఏడాది జనవరిలో 16వేల మందిపై వేటు వేసింది. ఇటీవల వేలాది మంది ఉద్యోగులను తొలగించిన కంపెనీల్లో ఒరాకిల్, మైక్రోసాఫ్ట్, టీసీఎస్, యాక్సెంచర్ ఉన్నాయి. మెటా సైతం 15వేలమంది ఉద్యోగులను తొలగించడానికి యోచిస్తున్నట్టు సమాచారం. ఇదీ చదవండి: పెరగనున్న హ్యుందాయ్ కార్ల ధరలు

## వరుసగా రెండోసారి.. ఆర్‌బీఐ వడ్డీరేట్లలో మార్పుల్లేవ్




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక వడ్డీరేట్లను మరోసారి యధాతథంగా ఉంచింది. ఈమేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక సమీక్ష ఇదే. ఫిబ్రవరిలో జరిగిన సమీక్షలోనూ ఈ వడ్డీరేట్లను ఆర్‌బీఐ యధాతథంగా ఉంచిన సంగతి తెలిసిందే. అయితే, గతేడాది మాత్రం వీటిని పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. ఆ తర్వాత డిసెంబరులో మరో పావుశాతం తగ్గించింది. దీంతో గతేడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది.

ఆర్‌బీఐ ప్రసంగంలోని కీలక అంశాలివే..

ప్రపంచ ఆర్థికవ్యవస్థకు అనూహ్య సవాళ్లు ఎదురవుతున్నాయి. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు వృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయి.

2026-27 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 6.9 శాతంగా నమోదుకావొచ్చని అంచనా వేస్తున్నాం.

చమురు ధరల్లో పెరుగుదల ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపించనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం 4.6 శాతంగా ఉండొచ్చు. ఏప్రిల్ 3వ తేదీ నాటికి భారత ఫారెక్స్ నిల్వలు 696.1 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

## పెరగనున్న హ్యుందాయ్ కార్ల ధరలు




దక్షిణకొరియా ఆటో మొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్ కార్లపై ధరలు పెంచనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు అన్నిరకాల మోడళ్లపై 1శాతం వరకు ధర పెంచుతున్నట్టు, కొత్త ధరలు మే నుంచి అమల్లోకి రానున్నట్టు పేర్కొన్నారు. "వివిధ వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ధరల సవరణ చేపట్టాల్సి వచ్చింది. కార్లలో వేరియంట్లు, మోడళ్ల ఆధారంగా వాటి ధరలు పెరిగే అవకాశం ఉంటుంది. వినియోగదారులపై భారం మోపాలనే ఉద్దేశం సంస్థకు లేదు. అందువల్లే స్వల్ప మొత్తంలో ధరలు పెంచేందుకు ప్రణాళిక రూపొందించాం" అని ఆటో మొబైల్ సంస్థ పేర్కొంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో నాలుగో త్రైమాసికంలో 2,08,275 యూనిట్లు అమ్ముడయ్యాయి. గత త్రైమాసికంతో పోలిస్తే ఇది 8.7శాతం ఎక్కువ. ఇప్పటివరకు దేశీయంగా జరిగిన విక్రయాల్లో ఇదే రికార్డు అని కార్ల తయారీ సంస్థ హ్యుందాయ్ తెలిపింది.

## కార్మికుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం: వేసవి జాగ్రత్తలపై అవగాహన సదస్సు



**మందమర్రి,ఏప్రిల్ 08, (నేటి మనదేశమ్):** ఉద్యోగుల మరియు కార్మికుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా సింగరేణి సంస్థ పనిచేస్తుందని, అందులో భాగంగానే గనుల వద్ద వేసవి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని ఆరోగ్య అధికారి డాక్టర్ పి.లోక్నాథ్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, డివై సీఎమ్ఓ మధుకుమార్, ఆదేశానుసారం, కెకె-5 గని పై ఉద్యోగులకు వేసవి జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.వడదెబ్బపై అవగాహన: డాక్టర్ లోక్నాథ్ రెడ్డి మాట్లాడుతూ.ఎండ తీవ్రత వల్ల కలిగే వడదెబ్బ లక్షణాలను వివరించారు. ఒకవేళ వడదెబ్బకు గురైతే తీసుకోవాల్సిన తక్షణ ప్రథమ చికిత్స గురించి కార్మికులకు క్షుణ్ణంగా వివరించారు.ఎండలు మండిపోతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ నిరంతరం ద్రవ పదార్థాలను (మంచినీరు, ఓఆర్ఎస్, మజ్జిగ) తీసుకోవాలని సూచించారు.ఆరోగ్యాన్ని దెబ్బతీసే మద్యపానం మరియు ధూమపానానికి ఈ వేసవి కాలంలో ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని ఆయన హెచ్చరించారు.గని మేనేజర్ శంభూనాథ్ పాండే, సేఫ్టీ ఆఫీసర్ చీకటి రమేశ్ మాట్లాడుతూ.. గనిపై పనిచేసే కార్మికులు అధికారుల సూచనలు పాటించి, ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గని సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఏ. రవళి, యూనియన్ల నాయకులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాము తనిఖీ




**జగిత్యాల, ఏప్రిల్ 08(నేటి మన దేశమ్ ప్రతినిధి):**:భద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు బుధవారం రోజున జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ దరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతినెల ఈవీఎంలను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని,నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బి.ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మరియు కలెక్టరేట్ ఏవో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతంగా,నాణ్యతతో కొనసాగాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



**జగిత్యాల, ఏప్రిల్ 08(నేటి మన దేశమ్ ప్రతినిధి):**:జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతంగా, నాణ్యతతో కొనసాగాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సూచించారు.ఈ మేరకు బుధవారం బీర్పూర్ మండలంలోని నరసింహులపల్లి గ్రామంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతిని సమగ్రంగా ఆరా తీసిన జిల్లా కలెక్టర్, కార్మికుల హాజరు నమోదు విధానం,ఎన్ఎంఎంఎస్ యాప్ పరిశీలన, జియోట్యాగింగ్‌తో ఫోటో క్యాప్చరింగ్ ప్రక్రియలను పరిశీలించారు. పనుల వద్ద కార్మికుల హాజరు సరైన రీతిలో నమోదు చేయాలని, ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా పర్యవేక్షణ బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కార్మికులకు సముచిత ఉపాధి కల్పించడమే లక్ష్యమని, ప్రతి అర్హుడికి పని దొరికేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం బీర్పూర్ మండల కేంద్రంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణ పనులు నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని, లబ్ధిదారులకు వీలైనంత త్వరగా గృహాలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.తదుపరి నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్సీ భవనాన్ని కూడా పరిశీలించి పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రజలందరికి నాణ్యమైన మెరుగైన వైద్యం అందే విధంగా వైద్యులు అందరు కూడా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రఘువరన్,హౌసింగ్ పీడీ ప్రసాద్, ఈఈపీఆర్ లక్ష్మణ్ రావు, తహసీల్దార్, ఎంపీడీఓ,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాలలో మెనూ అమలు చేయాలి



**నారాయణ్‌పేట ఏప్రిల్ 08( నేటి మన దేశమ్ ప్రతినిధి)** జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ, బాలుర, ఆనంద నిలయం( బాలికల) వసతి గృహాల ను తనిఖీ చేశారు. బాలుర వసతి గృహంలో మరుగు దొడ్లను, గదులను, డైనింగ్ హాల్, వసతి గృహ పై కప్పును పరిశీలించారు. వంటగదిలో సరుకుల నాణ్యతను చూశారు. అక్కడి మెనూ బోర్డును చూసి, మెనూ ప్రకారం టిఫిన్, స్నాక్స్, రాత్రి భోజనం ఇస్తున్నారా అని హాస్టల్ వార్డెన్ ను ప్రశ్నించారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన మెనూ ను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమీపంలో ఉన్న ఆనంద నిలయాని (బాలికల వసతి గృహం) కి వెళ్ళి పరిసరాలను చూశారు. వంటగదిలోకి వెళ్ళి వంట మనుషులతో మాట్లాడి మెనూ గురించి ఆరా తీశారు. రోజూ ఖచ్చితంగా మెనూ ప్రకారమే పిల్లలకు ఆహారం ఇవ్వాలని స్పష్టం చేశారు. అదనపు మరుగు దొడ్ల కోసం ప్రతిపాదనలు చేసి పంపాలని వార్డెన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, వార్డెన్ నిర్మలా పాల్గొన్నారు.

## శామీర్‌పేట్ పరిధిలో 12 ఏళ్ల బాలుడు అదృశ్యం



**శామీర్ పేట, ఏప్రిల్ 08, (నేటి మనదేశమ్):** ఓ బాలుడు అదృశ్యమైన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. తూముకుంట గ్రామానికి చెందిన డెరుహు నిషాద్ (35), కూలీ, తన కుమారుడు కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల వివరాల ప్రకారం, నిషాద్ కుటుంబం గత రెండేళ్లుగా తూముకుంట గ్రామంలో నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది.ఈ నెల 5వ తేదీ ఉదయం సుమారు 9 గంటలకు నిషాద్, అతని భార్య పనిమీద ఇంటి నుంచి వెళ్లి, సాయంత్రం 6 గంటలకు తిరిగి వచ్చేసరికి చిన్న కుమారుడు ఇంట్లో ఉండగా, పెద్ద కుమారుడు త్రిమ్యాంక్ నిషాద్ (12) ఇంట్లో లేకపోవడం గమనించారు. అనంతరం కుటుంబ సభ్యులు బాలుడిని చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు.అదృశ్యమైన బాలుడు మధ్యస్థ కాయధారణతో, మాధ్యమ వర్ణం, నల్ల జుట్టు కలిగి ఉన్నాడు. అదృశ్యమైన సమయంలో ఎరుపు రంగు టీ-షర్ట్, నల్ల ప్యాంట్ ధరించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ మేరకు పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలుడు ఎక్కడైనా కనిపించినా లేదా ఎటువంటి సమాచారం తెలిసినా సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## బాలాజీ హోమ్స్ సమస్యల పరిష్కారానికి కృషి

**అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంతం శిరీష కృష్ణారెడ్డి**



**శామీర్ పేట, ఏప్రిల్ 08, (నేటి మనదేశమ్):** అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని మజీద్‌పూర్ బాలాజీ హోమ్స్ కాలనీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ కంతం శిరీష కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం కాలనీలో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ హేమలత, కౌన్సిలర్లు సరసం వనజా రెడ్డి, దేశమంత రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అంచెలంచెలుగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇండ్ల కోసం వచ్చిన ప్రజలు సమస్యలను కూడా ఎదుర్కొంటున్న పరిస్థితి ఏర్పడిందని, వాటిని ఒక్కొక్కటిగా అధిగమించేందుకు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో షామీర్‌పేట్ మండలం మాజీ రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు కమతం కృష్ణారెడ్డి, మజీద్‌పూర్ మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేష్, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తునికి బిక్షపతి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తునికి రమేష్, నాయకులు భాస్కర్ గౌడ్, నర్సింగరావు, మున్సిపల్ ఇంజనీర్ సనా, మున్సిపల్ అధికారి వేణుగోపాల్, కాలనీ అధ్యక్షుడు కే సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కే దాస్ తదితర కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అందరిని అబ్బురపరుస్తున్న ఎంపీపీ ఎస్ అంగడి బజార్ స్కూల్ విద్యార్థినిలు



**మందమర్రి ఏప్రిల్ 08, (నేటి మనదేశమ్):** ఉపాధ్యాయురాలు పెంబర్తి రజిత మేడంను పలువురు అభినందిస్తున్నారుమందమర్రి పట్టణం అంగడి బజార్ కే కే వన్ సిఎస్ పి రోడ్ లో ఎం పి పి ఎస్, కళ్యాణిఖని లో చదువుతున్న మహంకాళి రితిక, ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని 5 నిమిషాలలో జీర్ణ వ్యవస్థ తెలుగు నక్షత్రాలు 50 పద్యాలు అనరాళంగా చెబుతుంది. మరో విద్యార్థిని సూరం శ్రీ చరిత, తెలుగు సంవత్సరాలు తెలుగు చెబుతుంది, నెలలు తిథులు గుండె ఊపిరితిత్తులు మెదడు జీర్ణవ్యవస్థ గురించి అనరాళంగా వివరిస్తుంది. మరో విద్యార్థిని నిత్యశ్రీ ఐదో తరగతి చదువుతున్నది రాష్ట్రాలు రాజధానులు అలవోకగా చెబుతుంది. మరో విద్యార్థిని నిహారిక నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని తెలంగాణలోని జిల్లాలను అనరాళంగా చెబుతుందని ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు పెంబర్తి రజిత న్యూస్ టుడే తో తెలిపారు.

## ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన విద్య



**అదిలాబాద్ ఏప్రిల్ 08 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** బుధవారం రోజు పట్టణంలోని కేఆర్ కే కాలనీ తెలుగు మీడియం ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట'కార్యక్రమం నిర్వహించారు.ప్రధానోపాధ్యాయుడు నర్రా నవీన్ యాదవ్ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో లభించే ఉచిత విద్యా సౌకర్యాల్లో నాణ్యమైన బోధన గురించి తల్లిదండ్రులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు నర్రా నవీన్ కుమార్ యాదవ్, ఉపాధ్యాయుడు శ్రీరామ్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు పంపిణీలో అనధికారిక కార్యకలాపాలు

**ఎంపిడిఓకు మద్దునూర్ సర్పంచ్ పిర్యాదు**



**జగిత్యాల , ఏప్రిల్ 8(నేటి మన దేశమ్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూర్ గ్రామశీలో ప్రభుత్వ పథకాల పంపిణి గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమేయం లేకుండా, రాజ్యాంగ విరుద్ధంగా, ప్రోటోకాల్ పాటించకుండా కొందరు వ్యక్తులు లబ్ధిదారులకు పంపిణి చేస్తున్నారని మద్దునూర్ సర్పంచ్ గాలిపెల్లి భారతి మహేష్ ఆధ్వర్యంలో వార్డ్ సభ్యులు ఎంపిడిఓ, తహసీల్దార్ లకు బుధవారం పిర్యాదు చేశారు.గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అనదికారికంగా సదరు వ్యక్తులు నేరుగా లబ్ధిదారులకు పంపిణి చేయడం రాజ్యాంగ విరుద్ధమని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలో ప్రభుత్వ పథకాల పంపిణీలో జరుగుతున్న అనధికారిక కార్యకలాపాలపై విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ, తహసీల్దార్ లను సర్పంచ్ భారతి మహేష్ , ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు కోరారు.

## యాప్రాల్ డివిజన్‌లో రూ.33 లక్షల సీసీ రోడ్ల ప్రారంభం



**నేరెడ్‌మెట్,ఏప్రిల్ 08, (నేటి మనదేశమ్):** నేరెడ్‌మెట్ పరిధిలోని యాప్రాల్ డివిజన్‌లో రామ హౌసింగ్ కాలనీలో రూ.33 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను బుధవారం ప్రారంభించారు.ఎంపీ ఈటల రాజేందర్, మాజీ కార్పొరేటర్ కోతపల్లి మీనా ఉపేందర్ రెడ్డి పాల్గొని రోడ్లను ప్రారంభించారు.కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి సంబంధించి జోనల్ కమిషనర్, కమిషనర్‌లకు వినతి పత్రాలు సమర్పించి అనుమతులు పొందినట్లు తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ పనులు పూర్తవడంతో కాలనీ ప్రజలు ఉపశమనం పొందారు. గతంలో రహదారి దుస్థితి కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు పేర్కొన్నారు.ఈ పనులు పూర్తయ్యేలా నిరంతర ఫాలోఅప్ చేసి సాధించడంలో ఎంపీ ఈటల రాజేందర్, మాజీ కార్పొరేటర్ కోతపల్లి మీనా ఉపేందర్ రెడ్డి కీలక పాత్ర పోషించారని కాలనీ వాసులు అభినందించారు. వారి కృషికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బీజేపీ సీనియర్ నాయకుడు కోతపల్లి ఉపేందర్ రెడ్డి, సత్యనారాయణ, భాస్కర్ గౌడ్, లడ్డూ, శ్యామ్, పరాస్ జైన్, ఆకారం సాయి, అభినవ్ గుప్తా, సుధర్శిణి, ధనలక్ష్మి, శుభ మెనన్, మరియో తదితర కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**అదిలాబాద్ ఏప్రిల్ 08 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** బుధవారం రోజు నిర్మల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీ ఆటోమొబైల్స్ ప్రారంభోత్సవం లో నిర్మల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమన్,మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి తో కలిసి పాల్గొని అభినందనలు తెలిపిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రావు,స్థానిక కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# మాత శిశు సంరక్షణకు కృషి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, ఏప్రిల్ 8, నేటి మనదేశమ్:**ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేయడం ద్వారా మాత శిశు సంరక్షణకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్నీ మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఆర్.ఎం.ఓ. శ్రీధర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అవసరమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. శుద్ధమైన త్రాగునీరు, నాణ్యమైన పోషక ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని, వ్యాధులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణీల వివరాలు నమోదు చేసి సమయానుసారంగా చేసుకోవలసిన వైద్య పరీక్షలు, తీసుకోవలసిన ఆహారం, పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంపొందించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆసుపత్రులు, సామాజిక ఆసుపత్రులు, ప్రభుత్వ ఆసుపత్రులు, పల్లె, పట్టణ దవాఖానాలు, ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలల ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం మాతా శిశు ఆసుపత్రి ఉన్న ప్రాంతంలో వరద నీటి ఇబ్బంది ఉన్నందున త్వరలో పూర్తి కానున్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చేందుకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడతామని తెలిపారు. లక్షెట్టిపేట సామాజిక ఆసుపత్రి, బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, చెన్నూర్ మండల కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తల నుండి వైద్యుల వరకు గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం స్టాఫ్ నర్సులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలని, స్నేహపూర్వక వాతావరణం లో వైద్య చికిత్స అందించాలని తెలిపారు.అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల నియంత్రణపై కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, ఏప్రిల్ 8, నేటి మనదేశమ్:**నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఎ. సి. పి.లు ప్రకాష్, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు లతో కలిసి వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో నకిలీ పత్తి విత్తనాలను అరికట్టడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాల వినియోగం వలన కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించడంతో పాటు నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేసే దళారులు, విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి మండలానికి పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వారు సమన్వయంతో నకిలీ విత్తనాల సరఫరా చేసే దళారులపై చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసేలా రైతులకు వివరించాలని తెలిపారు. గ్రామాలలో దళారులు ఎవరైనా విడిగా పత్తి విత్తనాలు విక్రయించినట్లయితే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. నకిలీ, నిషేధిత పత్తి విత్తనాల వినియోగం కారణంగా పెరిగే కలుపు తొలగించేందుకు గ్లైపోసిట్ మందు పిచికారి చేయడంతో భూసారం దెబ్బతింటుందని, క్యాన్సర్ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సిబ్బంది విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహించాలని, జిల్లా సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు చేపట్టాలని తెలిపారు. రైతులు ప్రభుత్వ అనుమతి గల విత్తనాలు మాత్రమే వినియోగించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల వద్ద నకిలీ విత్తనాలు వాడకం వలన రైతులకు, పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించాలని తెలిపారు. లైసెన్సు లేని దుకాణాల ద్వారా విక్రయించే ఏ విత్తనమైన నకిలీ విత్తనంగానే పరిగణించబడుతుందని, రైతులు లైసెన్సు గల షాపుల ద్వారానే విత్తనాలు కొనుగోలు చేయాలని, సంబంధిత షాపుల వద్ద నుండి రసీదులు తీసుకోవాలని తెలిపారు.డిసిపి మాట్లాడుతూ గత సంవత్సరము జిల్లాలో 17 కేసులు నమోదు చేసి 54 మందిని అరెస్టు చేయడం జరిగిందని, సుమారుగా 14 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. విత్తనం నాటే సమయానికి ముందే పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రారంభించి నకిలీ విత్తనాలను అరికట్టడంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దారులు, ఏ డి ఏ లు, ఎస్ఐలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి వ్యాఖ్యలు అర్ధ రహితం.

**6 గ్యారంటీల అమలు చేసి మాట్లాడాలి.**
**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.**



**జగిత్యాల/గొల్లపెల్లి, ఏప్రిల్ 08(నేటి మన దేశమ్ ప్రతినిధి):**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆ జీవిక మిషన్ గ్రామీణ్ అని పేరు మార్చి ఉపాధి కూలీల పాలిట శాపంగా మార్చారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు అర్ధ రహితమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. తెలంగాణలో నిర్మిస్తున్న రెండు పడకల ఇళ్లకు ఇందిరమ్మ పేరు ఎందుకు పెట్టారని అసలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ఇందిరమ్మకు ఏమి సంబంధమని ప్రశ్నించారు.బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బస్టాండ్ లలో గ్రామ కూడల్లలో నిర్మించిన మరుగుదొడ్లను కూడా వదిలిపెట్టకుండా ఇందిరమ్మ రాజీవ్ గాంధీ పేర్లు పెట్టిన కాంగ్రెస్ పార్టీకి బిజెపిని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. గాంధీ పేరు తొలగించి గాంధీజీని మరోసారి హత్య చేయాలని బిజెపి చూస్తుందని మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన గాంధీలు అందరూ నకిలీ గాంధీ లేనని అసలైన గాంధీల పేరు చెప్పుకోనిదే కాంగ్రెస్ పార్టీకి పూట గడవని పరిస్థితిలో ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధంగా ప్రజాస్వామ్య బద్దంగా పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి మెజార్టీ ఎంపీల అభిప్రాయం మేరకు పథకం పేరు మార్చిందని విధివిధాలను మరింత మెరుగుపరిచిన విషయం కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలన్నారు. ఈ పథకం విషయంలో కేంద్రం రాష్ట్రాలపై ఎలాంటి బారం నెట్టడం లేదని పాత విధానాన్నే కఠినంగా అమలు చేస్తూ ప్రజలకు చెందాల్సిన డబ్బులకు జవాబుదారితనం మరియు పథకంలో జరుగుతున్న అవినీతి నిర్మూలనకు మార్పులు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోవడంలేదని ఎద్దేవా చేశారు. ఉపాధి కూలీల పని దినాలు గతంలో 100 రోజులు ఉంటే ప్రస్తుతం 125 రోజులకు పెంచిందని ఉపాధి హామీ కూలీల వేతనాన్ని కూడా పెంచిందని ఇట్టి వేతనాలను నూటికి నూరు శాతం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందన్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని అన్నారు. నకిలీ జాబ్ కార్డుల ఏరివేత పనికి హాజరు కాకున్నా రికార్డుల్లో హాజరైనట్టు నమోదు చేయడం మొదలగు విషయాలను నిరోధించడం మరియు నూటికి నూరు శాతం డిజిటలైజేషన్ ఆధార్ సీడింగ్ జియో ట్యాగింగ్ ఎన్ ఎం ఎస్ ఎస్ యాప్ డిబిటి నిధుల పర్యవేక్షణపై పనుల ఎంపికలో మార్పు సోషల్ ఆడిట్ లాంటివి గ్రామసభల ముందు జవాబుదారితనంగా ఉండడానికి చట్టాన్ని కఠినంగా అమలు చేస్తే స్కాములు చేసి కమిషన్లు దొబ్బిన కాంగ్రెస్ పార్టీ గగ్గోలు పెడుతుందని ఇది కాంగ్రెస్ నాయకుల దిగజారుడుతనానికి నిదర్శమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా తెలంగాణ ప్రజల పట్ల ప్రేమ ఉన్నట్లయితే 6 గ్యారంటీలో అమలు చేసి మాట్లాడాలని అన్నారు.ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చెవులమద్ది శేఖర్, జిల్లా నాయకులు కట్ట మహేష్, నాయకులు సింహాచలం సత్యనారాయణ,ప్రశాంత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు..

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్ కుమార్ ను ఘనంగా స్వాగతం పలికిన కోరుట్ల నియోజకవర్గ బిజెపి శ్రేణులు





**కోరుట్ల,ఏప్రిల్ 08(నేటి మన దేశమ్ ప్రతినిధి):**:బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండవసారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తన సొంత ఊరు కోరుట్ల పట్టణానికి మొదటిసారిగా వస్తున్న సందర్భంగా సురభి నవీన్ కుమార్ ని కోరుట్ల నియోజకవర్గ బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు,మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి కోరుట్ల పట్టణంలోని వారి ఇంటి వరకు ర్యాలీ నిర్వహించారు .కోరుట్ల బస్ స్టేషన్ ఔట్ గేట్ వద్ద కార్నర్ మీటింగ్ లో కార్యకర్తలనుద్దేశించి సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ బిజెపి అంటేనే కార్యకర్తల పార్టీ అని కార్యకర్తలు లేకుంటే ఏ నాయకుడు లేడు అని ఏ కార్యకర్తకు కష్టం వచ్చిన మీ కుటుంబ సభ్యులుగా మీ తోడుంటానని నా చివరి శ్వాస వరకు కాషాయాన్ని విడిచేది లేదని ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఎదురొడ్డి పోరాడుతానని తెలియజేశారు,తనపై నమ్మకంతో తనకి రెండవ సారి బాధ్యత ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, సంఘం పెద్దలకి ధన్యవాదాలు తెలియచేశారు. అనంతరం వారి నివాసం వరకు బైక్ ర్యాలీగా బయలుదేరారు.బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండవసారి బాధ్యతలు స్వీకరించినందుకు బిజెపి శ్రేణులు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పాడి రైతు కుటుంబానికి పాల ఉత్పత్తి దారుల సంఘం అండ



**వేములవాడ, ఏప్రిల్ 08: నేటి మన దేశమ్ ప్రతినిధి** పాల ఉత్పత్తి దారుల సంస్థ అధ్యక్షులు అసరి ఎల్లయ్య ఆధ్వర్యంలో మార్చి 29న ప్రమాదవశాత్తు మరణించిన పాడి రైతు మూడేక లక్ష్మీరాజం కుటుంబానికి సంఘం తరపున 50 కిలోల బియ్యం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ ఈ సహాయక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పొట్లపెల్లి శ్రీనివాసరావు, కిషన్‌రావు, గౌతమ్‌రావు, మూడేక మల్లయ్య, తాళ్లపెల్లి పాపయ్య, దుంద్రపెల్లి బక్కయ్య, గంగుల బాలకిషన్, పొట్ల బాలయ్య, మల్లవేణి శ్రీనివాస్, సూపర్‌వైజర్ శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి నక్క పరశురాములు, రామిడి మహేష్ పాల్గొన్నారు.

# రేణుకుంట ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ కోసం కమిటీ ఏర్పాటు




**కరీంనగర్, ఏప్రిల్ 8: నేటి మన దేశమ్ ప్రతినిధి** సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 26 న తిమ్మాపూర్ మండలం రేణికుంట ఉప మండలం లో నిర్వహించనున్న హిందూ సమ్మేళన నిర్వహణ కోసం బుధవారం రోజున కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కమిటీకి శ్రీ అభయాంజనేయ సహిత శ్రీ జేటీశ్వర కాశి విశ్వనాథ ఆలయహిందూసమ్మేలనసమితి గా నామకరణం చేశారు. . కమిటీ కి అధ్యక్షులుగా దేవరాజు ,కార్యదర్శి గా నీలం చంద్ర రెడ్డి. ఉపాధ్యక్షులుగా మల్లెతుల తిరుపతి,ఎలుక ఆంజనేయులుకనకం కొమురయ్య, బిల్ల సంతోష్‌పిస్క కృష్ణ కిషోర్ ,పురం కిరణ్ ఉప కార్యదర్శిగా లుకర్ర మణికంఠ నీలం జగన్ రెడ్డి,కాల్వ నరేష్ పిస్క భూమేష్,అందె శేఖర్ఉప్పునుట్టి సాగర్., కోశాధికారిగా గాజుల అజయ్ ఖండ సేవ ప్రముఖ్,మహిళా ప్రముఖులు గా మేడిపల్లి సత్యవతి, కొమ్మెర గీతా,నీలం స్వప్న, ప్రచార కార్యదర్శి గానీలం రాంరెడ్డి కార్యవర్గ సభ్యులు మేడిపల్లి జనార్దన్ రెడ్డి,కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి,మల్లెతుల చందు, కాల్వ శ్రీనివాస్ ల నియామకం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక సమరత తెలంగాణ ప్రాంత సభ్యులు పుల్లూరి రామారావు హిందూ సమ్మేళన ఆవశ్యకత గురించి వివరించి మాట్లాడారు. దేశానికి ఆత్మ హిందూ ధర్మం, హిందూ సంస్కృతి, హిందూ సమాజాన్ని కాపాడుకోవాలని, హిందువులు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను పరిష్కరించుకోవడానికి ఐక్యమత్యంతో నేడు ముందు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి హిందువులో ఆత్మవిశ్వాసాన్ని, ఐకమత్యాన్ని నింపడం, దేవాలయ వ్యవస్థ పటిష్టం చేయడం, సమాజంలో సామాజిక సమరతను నిర్మాణం చేయడం, కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడం, స్వదేశీ వస్తువుల వాడకాన్ని ప్రోత్సహించడం, జాతీయ భావాన్ని పెంపొదించడం కోసం హిందూ సమాజం ఐక్యతతో ముందు కొనసాగాలని ఉద్దేశంతో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# ఉపాధి కూలీల సంఖ్య పెంపొందించాలి.....

## జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 08 (నేటి మనదేశమ్ ప్రతినిధి ) :**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులను వేగవంతం చేసేందుకు ఉపాధి కూలీల సంఖ్య పెంపొందించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి బుచ్చన్న లతో కలిసి జిల్లాలోని ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలో గల క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో పనిచేసే ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. వేసవి దృష్ట్యా గ్రామీణ ప్రాంతాలలోని కూలీలకు ఉపాధి కల్పించాలని, ప్రతి గ్రామపంచాయతీలో కనీసం 100 మందికి పైగా కూలీలు పనిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం ద్వారా కూలీల హాజరును పక్కాగా నమోదు చేయాలని, ఎలాంటి అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో కూలీలను చైతన్యపరచి పనులు కల్పించడంలో క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో లక్ష్యానికి అనుగుణంగా కూలీల సంఖ్య పెంపొందించి, నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని తెలిపారు. కూలీల సంఖ్య పెంపొందించడం ద్వారా ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టే అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి భౌతికకాయానికి బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి నివాళి

**వేములవాడ, ఏప్రిల్ 08: నేటి మన దేశమ్ ప్రతినిధి**వేములవాడ పట్టణంలోని శాత్రాజుపల్లిలో మరణించిన రాచర్ల అగవ్వ భౌతికకాయానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కొట్టాల జనార్దన్ రెడ్డి, కొప్పర సంతోష్, భూపేందర్, నల్ల సతీష్, వికుర్తి సాయి గౌడ్, బండి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# కల్తీ ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలి-అదనపు కలెక్టర్

**-ఘనంగా'ఫుడ్ సేఫ్టీ వాకథాన్'**




**అదిలాబాద్ ఏప్రిల్ 08 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** ప్రతి ఒక్కరూ నాణ్యమైన,పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్య వంతులు అవుతారనిఅదనపు కలెక్టర్ రాజేశ్వర్ అన్నారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రి నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు నిర్వహించిన వాకథాన్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ నాణ్యమైన,పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించగలరని సూచించారు.ప్రస్తుత తరుణంలో తీసుకునే ఆహారంలో రసాయనాల వాడకల ఎక్కువైందని,వాడకల వల్ల అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు.అనంతరం పలువురికి ఫుడ్ లైసెన్స్ లను అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆహార భద్రత అధికారి ప్రత్యూష ,జిల్లా సంక్షేమ అధికారి మిల్కా ,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్,రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్,ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ నాయక్,వైద్యులు దీపక్ పుష్కర్,నరేందర్,ఇతర అధికారులు,అంగన్వాడీలు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు ఎ టీ ఎం ల వద్ద అప్రమత్తత ఉండాలి

**నారాయణపేట సీఐ శివశంకర్**



**న్‌ారాయణ్‌పేట ఏప్రిల్ ,08( నేటి మన దేశమ్ ప్రతినిధి)** నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం పోలీసు అధికారులు బ్యాంకులు, ఏటీఎంల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కస్టమర్లకు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీలు నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా అధికారులు పలు బ్యాంకులను సందర్శించి, అక్కడికి వచ్చే కస్టమర్లతో మాట్లాడి నగదు లావాదేవీల సమయంలో పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ముఖ్యంగా పెద్ద మొత్తంలో నగదు డ్రా చేసి ఇంటికి తీసుకెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అధికారులు మాట్లాడుతూ... బ్యాంకులు, ఏటీఎంల వద్ద రోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు లావాదేవీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో దొంగలు కస్టమర్లను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా అధిక మొత్తంలో నగదు డ్రా చేసే వారిని గమనించి, వారి వెంట వెళ్లి మార్గమధ్యలో దొంగతనాలకు పాల్పడే ఘటనలు పెరుగుతున్నాయని హెచ్చరించారు.కస్టమర్లు తప్పనిసరిగా ఈ క్రింది జాగ్రత్తలు పాటించాలని సూచించారుఏటీఎం వద్ద అపరిచితులకు కార్డు ఇవ్వకూడదుఏటీఎం పిన్ నెంబర్ ఎవరితోనూ పంచుకోకూడదుఅపరిచితులు చెప్పే మాటలను నమ్మరాదుఅధిక మొత్తంలో డబ్బులు తీసుకెళ్తున్నప్పుడు ఒంటరిగా కాకుండా ఇద్దరు లేదా ముగ్గురు కలిసి వెళ్లాలిడబ్బులు తీసుకున్న వెంటనే నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా జాగ్రత్తగా ఇంటికి చేరుకోవాలిఇంకా బ్యాంకు పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అలాగే సైబర్ నేరాలు జరిగి అకౌంట్లు డబ్బులు పోతే వెంటనే గోల్డెన్ అవర్స్ లో 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం చర్యలు తీసుకుంటున్నారని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటేనే ఇలాంటి నేరాలను పూర్తిగా నివారించగలమని అధికారులు తెలిపారు

# ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ వైద్యంపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి.

**జిల్లా కలెక్టర్ అంకిత్..**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08,( నేటి మనదేశమ్),** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పాల్వంచ వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న జిల్లాలో ప్రజలకు నాణ్యమైన మరియు అందుబాటులో ఉన్న వైద్య సేవలను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడం అత్యంత కీలకమని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ నమ్మకాన్ని నిలబెట్టడం ప్రతి అధికారి, సిబ్బందిపై ఉన్న బాధ్యతగా తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 06 నుండి 11వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇతర జిల్లాలతో పోలిస్తే ఈ జిల్లాలో ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు ఉన్న నమ్మకం విశేషమని తెలిపారు .క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు రాష్ట్ర స్థాయి అవార్డులను స్వీకరించేందుకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతికి వెళ్లినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయితో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కూడా అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి తుకారాం రాథోడ్ మాట్లాడుతూ, జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు మరియు ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 43 మంది ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు దారా ప్రసాద్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ప్రసాద్ నాయక్, డాక్టర్ స్పందన, డాక్టర్ తేజస్వి, వైద్య శాఖ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు కార్పొరేట్ తరహా వైద్య సేవలు అందాలి..

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, ఏప్రిల్ 08 (నేటి మనదేశమ్ ప్రతినిధి ):** జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ప్రాంగణంలోని అత్యవసర వైద్య సేవల విభాగాన్ని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పట్టణంలోని జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం చివరిదశలో ఉన్న అత్యవసర వైద్య సేవల విభాగాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఆసుపత్రి భవంతి నిర్మాణానికి సంబంధించి మ్యాపులను సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన వివరాలు, ఇంకా చేపట్టవలసిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత వివిధ విభాగాలను పరిశీలించారు. శస్త్ర చికిత్సల గదులు, డయాలసిస్ కేంద్రం, ఐ.సి.యు, గైనిక్ విభాగం, ఎలక్ట్రికల్ యూనిట్, ఫైర్ సేఫ్టీ విభాగాలు పరిశీలించారు. మిగిలి ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవల నిమిత్తం అందుబాటులోకి తేవాలన్నారు. అనంతరం సమీపంలోని యుడిఐడి (సదరం) కేంద్రం, డ్రగ్స్ డి అడిక్షన్ సెంటర్ లు పరిశీలించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అత్యవసర వైద్య సేవల విభాగం, రక్త పరీక్షల గది, తదితర విభాగాలు పరిశీలించారు. అన్ని రకాల రిజిస్టర్లను చూశారు. బ్లడ్ బ్యాంక్ ను తనిఖీ చేసి, రికార్డు పరిశీలించారు. రికార్డుల్లో ఇంతకుముందు బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తం పొందిన వారికి ఫోన్ చేసి, వివరాలు సరిపోల్చారు. రికార్డులు, రసీదులు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ తనిఖీలలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శారద, తహసీల్దార్ రాజు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు పట్టణంలోని గుల్జార్ మార్కెట్ ప్రాంతంలో గల బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని రకాల రిజిస్టర్లను పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స కొరకు రోగులకు సేవా దృక్పథంతో వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్, అధికారులు సౌమ్య, స్థానిక కౌన్సిలర్ తౌహిదుద్దీన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో విధులు బహిష్కరించి ఆందోళన చేసిన న్యాయవాదులు



**కోదాడ ఏప్రిల్ 08, (నేటి మనదేశమ్):** ఏపీలో యువ న్యాయవాది పూజారి ఎల్లయ్య హత్యను నిరసిస్తూ బుధవారం కోదాడలో న్యాయవాదులు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు. హత్యకు కారకులైన వారిని ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని న్యాయవాది కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.న్యాయం కోసం పోరాడే న్యాయవాదులకే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. ఏపీ ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్‌గా తీసుకొని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, కోశాధికారి కోడూరు వెంకటేశ్వరరావు, లైబ్రరీ సెక్రటరీ గాలి శ్రీనివాస్ నాయుడు, సీనియర్ న్యాయవాదులు నాగార్జున, సుధాకర్ రెడ్డి, రంగారావు, కాకర్ల వెంకటేశ్వర్లు, హేమలత, రంజాన్ పాషా, నాగుల్ పాషా,హనుమంతరావు, పెద్దబ్బాయి, అబ్దుల్ రహీం,ఉయ్యాల నరసయ్య, రియాజ్, తాటి మురళి, రమేష్ బాబు, శరత్ కుమార్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# కన్నతల్లిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకులు

**జగిత్యాల ఏప్రిల్ 08(నేటి మన దేశమ్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రానికి చెందిన ఆఫ్సరీ బేగం (72) అనే వృద్ధురాలిని కొడుకులు అబ్దుల్ ఫహీం, అబ్దుల్ ఖయ్యూమ్, అబ్దుల్ నయీమ్ లు పోషించక ఇంట్లోంచి గెంటి వేయగా జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. కాగా బుధవారం ఆ వృద్ధురాలు ఆర్డీవో కార్యాలయ ఆవరణలో తన గోడు విలేకరులకు వినిపించారు. తనకు సంబంధించిన భూములు తీసుకున్న కొడుకులు, తన ఆరుగురు కూతుర్లకి సైతం ఎలాంటి ఆస్తులు ఇవ్వకుండా, తనను పోషించక ఇంట్లోంచి గెంటివేశారని ఆ తల్లి రోధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన మూడో కొడుకు నుంచి చట్ట ప్రకారం నెలకు రూ. 10 వేలు ఇప్పించాలిని, మిగితా ఇద్దరు కొడుకుల నుంచి సైతం చెరి రూ. 10 వేలు ఇప్పిస్తూ తన ఇంటిని తనకు స్వాదీనం చేయించాలని ఆర్డీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి డి. రమేష్ కు ఫిర్యాదు చేయగా వయో వృద్ధుల సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి ), సెక్షన్ 23 ల కింద కేసులు నమోదు చేశారు. వృద్ధురాలి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, వృద్ధుల చట్టం కాన్సిలియేషన్ అధికారి పి. సి. హన్మంత్ రెడ్డి, వృద్ధురాలి కూతుర్లు పాల్గొన్నారు.




ఫిర్యాదు చేస్తున్న వృద్ధతల్లి

# గిరిజన ఉత్పత్తులకు ప్రోత్సాహం - భద్రగిరి మార్ట్ నిర్వహణపై అధికారుల దృష్టి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (నేటి మన దేశమ్ ప్రతినిధి)** గిరిజనులకు ఆర్థికంగా చేయూత అందించేందుకు ప్రారంభించిన భద్రగిరి మార్ట్‌లో వినియోగదారులకు ఆర్గానిక్ ఉత్పత్తులపై పూర్తి అవగాహన కల్పించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సూచించారు. మార్ట్‌ను సందర్శించిన ఆయన నిత్యవసర సరుకుల స్టాక్, అమ్మకాల వివరాలను పరిశీలించారు.గిరిజన రైతులు, మహిళా సంఘాలు సరఫరా చేసే నాణ్యమైన ఆర్గానిక్ ఉత్పత్తులను మాత్రమే అందుబాటులో ఉంచాలని, సరుకులను నాణ్యత పరిశీలన అనంతరం సరైన ప్యాకింగ్‌తో వినియోగదారులకు అందించాలని ఆదేశించారు. ఎంఆర్పీ ధరలకే విక్రయాలు జరపాలని, వినియోగదారుల అవసరాలపై సమాచారం సేకరించి అధికారులకు తెలియజేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, మార్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రయాణికుల దాహార్తి తీరుస్తున్న కండక్టర్



**అదిలాబాద్ ఏప్రిల్ 08 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** బుధవారం రోజు జిల్లాలో రోజురోజుకి పెరుగుతున్న ఉష్ణోగ్రతలు నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.బస్సుల్లో ప్రయాణిస్తున్న వారు దప్పికను తీర్చుకునేందుకు ఇక్కట్లు పడాల్సి వస్తోంది.ప్రయాణికుల అవస్థలను గుర్తించిన ఆర్టీసీ కండక్టర్ షేక్ నజీర్ తన బస్ లో ప్రత్యేకంగా వాటర్ క్యాన్ ను అందుబాటులో ఉంచారు.ప్రయాణికులకు చల్లటి మంచినీటి సౌకర్యం కల్పిస్తూ వారు ఇబ్బంది పడకుండా ప్రయాణం సాగించేలా చొరవ చూపారు.కండక్టర్ యొక్క కృషిని అదిలాబాద్ డిపో మేనేజర్ జి ప్రతిమారెడ్డి కండక్టర్ కు అభినందించారు.

# ఘనంగా వివేకకవర్ధిని డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు




**మందమర్రి ఏప్రిల్ 08, (నేటి మనదేశమ్):** వివేకకవర్ధిని డిగ్రీ కళాశాల స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు మందమరి పట్టణంలోని సాయి మిత్ర గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఊదరి చంద్రమోహన్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతూ విద్యతో పాటు నైతిక విలువలను కూడా అలవరచుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో విద్యాసంస్థల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. అలాగే కళాశాల పూర్వ విద్యార్థులను, ఘనంగా సన్మానించారు.

# నేరేడ్మెట్‌లో అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత



**నేరెడ్ మెట్, ఏప్రిల్ 08, (నేటి మనదేశమ్):** నేరెడ్ మేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఓటీ బృందం మరియు నేరేడ్మెట్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలలో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నాగాయన్‌పల్లి తండా (తుర్కపల్లి)కు చెందిన బానోతు ఈశ్వర్ (23), బానోతు కవిత (57) మరియు ఒక మైనర్ బాలుడు గురువారం ఉదయం సుమారు 9.30 గంటల సమయంలో న్యూ విద్యానగర్ ప్రాంతంలో అశోక్ లేలాండ్ గూడ్స్ ఆటోలో 96 బస్తాల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. సమాచారం మేరకు దాడి నిర్వహించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రజల కోసం ఉద్దేశించిన పిడిఎస్ సరుకులను అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# సోషలిస్టు క్యూబాకు అండగా నిలుద్దాం...

## పలు చోట్ల సంఘీభావ నిధి సేకరణ



**భీమునిపట్నం ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** సోషలిస్టు క్యూబా దేశాన్ని మానవతా దృక్పథం తో ఆదుకోవాలని , అక్కడి ప్రజలకు ఆర్థికంగా సహకరించాలని సి పి ఎం భీమిలి జోన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి, ఎస్ అప్పల నాయుడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఆ దేశం పై అమెరికా ఆశిక్షలు, నిర్బంధాలను ఎత్తువేయాలని డిమాండ్ చేశారు. పార్టీ పిలువు మేరకు బుధ వారం భీమిలి లో క్యూబా సంఘీభావ నిధి సేకరించారు. స్థానిక ఆర్డీఓ, తహశీల్దార్ కార్యాలయాలు, సాధారణ ప్రజలు, వివిధ స్థాయిల అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, అమెరికాకు 90మైళ్ళ దూరంలో ఉన్న సోషలిస్టు దేశమైన క్యూబా ను అమెరికా సామ్రాజ్య వాదం 60 ఏళ్ల నుంచి నిర్బంధాలకు గురి చేస్తుందన్నారు. ప్రాణాలైనా వదులుకుంటాం గానీ సోషలిజాన్ని వదల బోమని క్యూబా ప్రజలు పోరాడుతున్నారని తెలిపారు మా నెక్స్ట్ టార్గెట్ క్యూబా దేశమని త్వరలో ఆ దేశం పై యుద్ధం చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడం అమెరికా దురహంకారానికి నిదర్శనమన్నారు. కోవిడ్ సమయంలో ప్రపంచం లోని అనేక దేశాలకు క్యూబా డాక్టర్లు వైద్య సేవలు అందించారని తెలిపారు. క్యూబా పై నేడు అమెరికా అనేక ఆంక్షలు విధిస్తోందన్నారు. ఆ దేశానికి సహకారం అందిస్తున్న దేశాలపై దాడి చేస్తోందన్నారు. క్యూబా లో పసి పిల్లలకు పాల పిండి, మందులు అందకుండా అడ్డుపడుతోందన్నారు. ఆ దేశానికి అవసరమైన విద్యుత్తు, బ్యాటరీలు, జనరేటర్లను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసు కోకుండా ఆంక్షలు విధిస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో క్యూబా ప్రజలు ఒంటరిగా లేరు, అక్కడి ప్రజలకు మేమంతా అండగా ఉన్నామని తెలియజెప్పడానికి మద్దతు కూడగ డుతున్నామని అన్నారు అమెరికా పెత్తనాన్ని సహించబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుజ్జు నరసింగరావు పాల్గొన్నారు.

# ప్రశ్నించే మీడియా సంస్థలపై దాడులా....?

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** రాష్ట్ర ప్రజలను, ప్రశ్నిస్తున్న మీడియా సంస్థలను హైదరాబాద్ లో ఉన్న ఏబిఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసిపీ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు కలసి వెళ్లి దాడులు చేయడం మీడియా సంస్థలకు ఉండే హక్కులను కాలరాయడమేనని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఉండే ప్రజలను ఎంత భయ భ్రాంతులకు గురి చేసారో చెప్పడానికి నిదర్శనమే మీకు వచ్చిన 11 అసెంబ్లీ సీట్లు అని అన్నారు. అధికారం పోయినా ఇంకా మీలో బుద్ధి రాలేదని, అహం పోలేదని, అన్నారు. అమరావతికి చట్టభద్దత కల్పిస్తూ పార్ల మెంట్ మరియు రాజ్యసభలో ఆమో దం పొందడం, రాష్ట్రపతి కూడా ఆమోదముద్ర వేయడంతో వైసిపీ నాయకుల పిచ్చి పరాకాష్టకు చేరిందని అన్నారు. అమరావతికి రాజముద్ర పడు తుంటే తలాతోకాలేని పేర్లు తెరమీదకు తెచ్చి సోషల్ మీడియా వేదికగా అభాసు పాలైన వైసీపీ ఇకనైనా మారాలని అన్నారు. గత వారం రోజులుగా ఆంధ్రజ్యోతి మీడియా వేదికగా చర్చిస్తున్న అమరావతి రాజదాని వార్తల నుండి ప్రజల మైండ్ ను దారిమళ్ళించడానికే మీడియాపై దాడులు చేసే కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి దాడులు, మానుకోవాలని అన్నారు. కూటమి పాలనలో రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతినే కుట్రలు, కుతంత్రాలకు తావు లేదని అన్నారు. రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని, రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు.

# 10వ తరగతి స్పాట్ వాల్యుయేషన్‌ను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్



**నంద్యాల, ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** శివారు ప్రాంతంలోని ఎస్‌డీఆర్ స్కూల్‌లో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్షల స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వాల్యుయేషన్ కేంద్రంలో జరుగుతున్న పనితీరును పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ జిల్లాల నుండి మొత్తం 1,86,489 మంది విద్యార్థుల సమాధాన పత్రాలు నంద్యాల జిల్లా కేంద్రానికి చేరుకున్నాయని డీఈఓ జనార్దన్ రెడ్డి కలెక్టర్‌కు నివేదించారు. ఈ నెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియ కొనసాగ నుందన్నారు. ఈ వాల్యుయేషన్ కార్యక్రమంలో 76 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 440 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 220 మంది స్పెషల్ అసిస్టెంట్లు పాల్గొంటూ, మొత్తం 14 గదుల్లో సమాధాన పత్రాల మూల్యాంకనం జరుగుతోందని డీఈఓ వివరించారు. సమాధాన పత్రాల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మాత్రమే కాకుండా స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాల వద్ద కూడా తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, కేంద్రాల్లో త్రాగునీరు, లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉన్నాయా లేదా అన్న విషయాలను జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ)ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమాధాన పత్రాల మూల్యాంకనంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా, కొట్టివేతలు లేకుండా అత్యంత జాగ్రత్తగా మార్కులు కేటాయించాలని ఎగ్జామినర్లకు కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఎస్‌సి, ఎస్‌టిలకు ఉచిత సౌరవిద్యుత్

**– ఏపీఇపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్, ఎమ్మెల్యే నాగమాధవి – డెంకాడలో సోలార్ ప్లాంట్లు ప్రారంభం**



**డెంకాడ, ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం కింద డెంకాడ మండలంలోని ఎస్‌సి కాలనీలో రెండు 2 కిలోవాట్ల సామర్థ్యం గల సౌర విద్యుత్ ప్లాంట్లను ఎపిఇపిడిసిఎల్ చైర్మన్ ,మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్, ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మంగళవారం ప్రారంభించారు. ఈ ప్లాంట్లను లబ్ధిదారులు సిహెచ్. రాంబాబు, శ్రీ సిహెచ్. లక్ష్మణ గార్ల ఇళ్ల వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఎమ్‌డి పృథ్వీతేజ్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన ద్వారా దేశవ్యాప్తంగా కోటి ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తి చేయడమే కాకుండా వినియోగదారులకు విద్యుత్ బిల్లుల్లో గణనీయమైన ఆదా కలుగుతుందని తెలిపారు. ఈ పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వం రూ.75,021 కోట్ల సబ్సిడీని కేటాయించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని విస్తృతంగా అమలు చేస్తూ, ఎస్‌సి, ఎస్‌టి వినియోగదారుల కోసం యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్ విధానంలో 2 కిలోవాట్ల సౌర రూఫ్‌టాప్ ప్లాంట్లను ఉచితంగా ఏర్పాటు చేస్తోందన్నారు. జిల్లాలో మొత్తం 50,946 ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులలో మొదటి విడతగా 15,018 మందికి రూ.170.48 కోట్ల వ్యయంతో 30.04 మెగావాట్ల సౌర రూఫ్‌టాప్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జగ్జీవన్ జ్యోతి యోజన ద్వారా ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ప్రతి నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 5089 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు ఉండగా, మొదటి విడతగా 1443 మందికి 2.866 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు రూ.16.29 కోట్ల రాయితీ అందిస్తున్నట్లు చెప్పారు. తీరప్రాంత గ్రామాల వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. డెంకాడ గ్రామంలో 21 సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవడానికి ఎస్‌సి, ఎస్‌టి కుటుంబాలు ముందుకు వచ్చాయన్నారు. మండలంలో 246 కుటుంబాలు ఈ ఉచిత సోలార్‌కు ముందుకు వచ్చాయని వీటిలో 128 కుటుంబాలకు సోలార్ ప్యానల్ బిగించామని చెప్పారు. కార్యక్రమంలో విద్యుత్తుశాఖ ఎస్ఇ ఎం.లక్ష్మణరావు, రూరల్ ఎస్ఇ ఆపరేషన్ జి.సురేష్ బాబు, డిఇ ఆపరేషన్ భోగాపురం సిహెచ్ మాధవ నాయుడు, ఎఇ అప్పలస్వామినాయుడు, ఎంపిపి బంటుపల్లి వెంకట వాసుదేవరావు, మాజీ ఎంపిపి కంది చంద్రశేఖరరావు, మాజీ జెడ్‌పిటిసి కందిసూర్యనారాయణ, టిడిపి నాయకులు పాణిరాజు, జనసేన రీజనల్ కోఆర్డినేటర్ తుమ్మిలక్ష్మీ రాజ్, మండల జనసేన కోఆర్డినేటర్ పైలశంకర్, జనసేన నాయకుడు సిరి అప్పారావు విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చోడవరంలో సోలార్ విద్యుత్ ప్రారంభించిన కలెక్టర్



**రామచంద్రపురం, ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** మండలం లోని చోడవరం గ్రామంలో ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్‌ను కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ బుధవారం ప్రారం భించారు. గ్రామంలోని కాంద్రకోట మంగయ్యమ్మ, బూర కుమారిల గృహాలపై ఏర్పాటుచేసిన పిఎం సూర్యఘర్ సోలార్ పలకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెను కబడిన తరగతుల ఎస్‌సి, ఎస్‌టిలకు ఉచిత విద్యుత్తును అందించేందుకు, అదనంగా ఉత్పత్తి అయిన విద్యుత్తును గ్రిడ్‌కు విక్ర యించడం ద్వారా కొంత ఆదాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2 కిలోవాట్ల సోలార్ సిస్టమ్‌పై భారీ రాయితీ రూ.1లక్షా65 వేల వరకు లభి స్తుందన్నారు. ఎస్‌సిలకు, ఎస్‌టిలకు ఈ మొత్తాన్ని ప్రభు త్వమే చెల్లిస్తుందన్నారు. సొంత ఇల్లు ఉండి, పైకప్పు పై సోలార్ ప్యానెల్స్ అమర్చడానికి అనువుగా ఉండాలన్నారు. దరఖాస్తు దారుడి పేరు మీద చెల్లుబాటు అయ్యే విద్యుత్ కనెక్షన్, ఆధార్ కార్డు. కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు ఉండాలన్నారు. దరఖాస్తు చేసిన ఇల్లు సోలార్ ఏర్పాటుకు అను కూలంగా ఉందో లేదో తనిఖీ చేసి అనుమతి ఇస్తారన్నారు. ప్రభుత్వం గుర్తించిన రిజిస్టర్డ్ వెండర్ల ద్వారా మాత్రమే ప్యానెల్స్ అమరుస్తారన్నారు. ఇన్స్టాలేషన్ పూర్తయ్యాక, డిస్కం నెట్ మీటర్ అమర్చు తారని అన్నారు. 2 కిలోవాట్ల సిస్టమ్ ద్వారా నెలకు 240 నుంచి 300 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని అన్నారు. ఇది ఒక సాధా రణ మధ్యతరగతి కుటుంబాల అవసరాలకు సరిపోతుందన్నారు. రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేసినందుకు నెలకు రూ.200 అద్దెగా ప్రభుత్వం చెల్లిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పర్యవేక్షక ఇంజినీర్ బి.రాజేశ్వరి, డివిజనల్ ఆపరేషన్ ఇంజినీర్ మల్లిక, ఎడి ఇ శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గ్యాస్ సమస్యను పరిష్కరించి చిన్నవ్యాపారులను ఆదుకోవాలి : సిపిఎం




**విజయనగరం, ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** గ్యాస్‌ను అందుబాటులోకి తెచ్చి చిరు వ్యాపారులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. బుధవారం రామకృష్ణ నగర్ లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఇరాన్ పై ఇజ్రాయిల్ ద్వారా అమెరికా చేస్తున్న యుద్ధంతో నేడు దేశవ్యాప్తంగా గ్యాస్ సమస్య వచ్చిందని, దీంతో చిరు వ్యాపారులు, బిర్యాని,నూడిల్స్, టిఫిన్స్ అమ్ముకొని జీవనం సాగించే చిరు వ్యాపారులు గ్యాస్ లేక వ్యాపారం వదిలేసి రోడ్డున పడ్డారన్నారు. వారిని ఆదుకోవాలని, గ్యాస్ సమస్య తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇస్తామన్నా ఉచిత గ్యాస్ సిలెండర్లు సప్లై చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర్ కమిటీ నాయకులు శాశీతమూర్తి, జగదాంబ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖలో దీర్ఘకాలిక సమస్యలపై నిరసన




**కడియం (తూర్పు గోదావరి) ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** వైద్య ఆరోగ్య శాఖలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, ఏప్రిల్ 8 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు దశల వారి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపు ఇచ్చింది. పిలుపులో భాగంగా బుధవారం కడియం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు నిరసన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ పి. రవి కుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర నాయకత్వ ఆదేశాల మేరకు, ప్రధానంగా 29 డిమాండ్ ల పరిష్కారం కొరకు ఈ కార్యక్రమాలు చేపట్టామని రవికుమార్ తెలిపారు. ఇందులో ముఖ్యంగా 12 వ పిఆర్సి నియమించి 36% ఐఆర్ ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం ప్రవేశపెట్టాలని, పెండింగ్ డిఏలు పెండింగ్ సరెండర్ లీవ్ నగదు చెల్లించాలని, కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, నగదు రహిత హెల్త్ కార్డ్స్ ద్వారా వైద్యం అందించాలని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్, పారామెడికల్, సపోర్టింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖరీఫ్ కు విత్తన ప్రణాళిక సిద్ధం

**– జిల్లాకు 56,423 క్వింటాళ్ల వేరుశనగ కేటాయింపు**

**– నాణ్యమైన విత్తనం సిద్ధం చేసి సరఫరా కు చర్యలు తీసుకోవాలని ఏపీ సీడ్స్ అధికారులకు ఆదేశం**

**। జిల్లా వ్యవసాయ అధికారి ఎం.రవి**



**అనంతపురం, ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** ఖరీఫ్ 2026 కు అవసరమైన సబ్సిడీ విత్తనాన్ని సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకు అనుగుణంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎం. రవి ఏపీ సీడ్స్ అధికారులు, సరఫరాదారులతో బుధవారం స్థానిక జెడిఎ కార్యాలయంలో ఖరీఫ్ 2026 విత్తన ప్రణాళిక, సరఫరా పై జిల్లా వ్యవసాయ అధికారి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎం. రవి మాట్లాడుతూ.. జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్-2026 కు 56 వేల 423 క్వింటాళ్ల వేరుశనగ, 60 క్వింటాళ్ల పెసలు, 759 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలు, 60 క్వింటాళ్ల కొర్రలు ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. ఏపీ సీడ్స్ అధికారులు, విత్తన సరఫరా దారులు ఖరీఫ్ -2026 నిబంధనలుకు అనుగుణంగా ఖరీఫ్ సాగుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు సిద్ధం చేసి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఏపీ సీడ్స్ అధికారులును, సర ఫరా దారులను జిల్లా వ్యవసాయ అధికారి ఎం. రవి ఆదేశిం చారు. ఈ సమావేశం నందు జిల్లా ఏపీ సీడ్స్ మేనేజర్ శ్రీనివాసులు, సాంకేతిక వ్యవసాయ అధికారి రాకేష్ నాయక్, విత్తన సరఫరాదారులు పాల్గొన్నారు.

# ఆశలను తుంచేసిన అకాల వర్షం



**రాజాం, ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** గత రెండు రోజు లుగా కురుస్తున్న అకాల వర్షాలు రైతుల ఆశలను తుంచేస్తున్నాయి. మామిడి, మొక్కజొన్న, వరి పంట చేతికొస్తున్న తరుణంలో కురుస్తున్న వర్షాలు, వీస్తున్న గాలులు రైతులను నష్టాల పాల్జేస్తున్నాయి. రెండు రోజులుగా ఈదురుగాలులు, కురిసిన వడగండ్ల వర్షాలకు పలు చోట్ల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. రాజాం మండలం యం జోగివలస, గారా చీపురుపల్లి, జెండాల దిబ్బలో గాలివాన బీభత్సం సృష్టించింది. బలమైన గాలులకు పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. చేతికొచ్చిన మామిడి పంట నేలరాలడంతో రైతులు కన్నీరు మున్నీర వుతున్నారు. ఈదురుగాలుల ధాటికి మామిడికాయలు రాలిపోయాయి. మొక్కజొన్న పంట పూర్తిగా నేలకొరిగింది. సుమారు 20 నుండి 30 ఎకరాల వరకు పంట నష్టపోయామని రైతులు తెలుపుతున్నారు. అసలే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావడంతో ఆందోళనలో ఉన్న రైతులు ఈ అకాల వర్షాల కారణంగా మరింత ఒత్తిడికి గురవుతున్నారు. పంట నష్టంపై పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి పంట నష్ట పరిహారాన్ని అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

## విశిష్ట సేవలకు గుర్తింపుగా రాష్ట్రాలకు శాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న డాక్టర్ గౌరీ ప్రసాద్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఏప్రిల్ 8: పినపాక నియోజకవర్గం ( నేటి మన దేశమ్ ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లామణుగూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముత్తినేని గౌరీ ప్రసాద్ విశిష్ట సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.ఆరోగ్య సేవల అభివృద్ధి, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ఆయన చూపిన కృషి ప్రశంసనీయం.మణుగూరు ప్రాంత ప్రజలకు సమయానికి వైద్యసేవలు అందేలా ఆయన చేపట్టిన చర్యలు విశేష ఫలితాలను ఇచ్చాయి.ప్రత్యేకంగా అత్యవసర సేవలు, మాతా-శిశు ఆరోగ్యంపై ఆయన దృష్టి సారించారు.ఆసుపత్రి సదుపాయాల మెరుగుదలలో కీలక పాత్ర పోషించారు.వైద్య సిబ్బందితో సమన్వయం చేస్తూ సేవల ప్రమాణాలను పెంచారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు.ఈ అవార్డు అందించినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహా కి మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీహెచ్ఎస్ రవిబాబు గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఈ అవార్డును మణుగూరు ఏరియా ఆసుపత్రి సిబ్బంది అందరికీ అంకితం చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సహచరులు, ప్రజలు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా నాలుగు లేబర్ కోడ్ ల ప్రతులను దగ్ధం చేసిన.. ఐ ఎఫ్ టి యు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఏప్రిల్ 8: పినపాక నియోజకవర్గం ( నేటి మన దేశమ్ ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా తొంభై ఏడు ఏండ్ల క్రితం ఏప్రిల్ 8వ తేదీ షహీద్ భగత్ సింగ్,బటు కేశ్వర్ దత్తులు బ్రిటిష్ పార్లమెంటులో బాంబులువేసి సామ్రాజ్య వాదులను తరిమికొడతామని శపథం చేసిన రోజు పురస్కరించుకుని ఏప్రియల్ ఎనిమిదిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేయాలని, కార్మికులందరూ వ్యతిరేకంగా పోరాట శపథం చేయించాలని, లేబర్ కోడ్ ల ప్రతులను దగ్ధం చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా మణుగూరులో ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో బుధవారం నాడు నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్,కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు, యు శివరామకృష్ణ, బి గోపి, జి శ్రీనివాసరావు, కే నాగరాజు, షేక్ రజబ్ అలీ , ఈ పవన్ కుమార్, వై శంకర్, ఎం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

## పత్రికా కార్యాలయంపై వైసీపీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

**పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాఘవరావు చౌదరి**



**నారాయణపేట ఏప్రిల్ 08( నేటి మన దేశమ్ ప్రతినిధి)** ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతలు, రౌడీ మూకలతో కలిసి దాడికి దిగడం మీడియా స్వేచ్ఛపై దాడి చేయడమే. వైసీపీ ఐదేళ్ల పాలనలో మీడియా సంస్థలపై, ఆంధ్రజ్యోతిపై అనేక వేధింపులకు, కుట్రలకు పాల్పడినా నిబ్బరంగా నిలిచాయి తప్ప భయపడలేదు. రౌడీ మూకలను వెంటేసుకుని స్వయంగా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు మీడియా కార్యాలయం పైకి వెళ్లడం వైసీపీ విష సంస్కృతికి నిదర్శనం. ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ దశాబ్దాలుగా కేసులకు, దాడులకు, ఒత్తిళ్లకు భయపడకుండా ప్రజా గళంగా నిలిచే పత్రికను, ఛానెల్ ను నడుపుతున్నారు. జర్నలిజంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన బ్రాండ్ ను సృష్టించుకున్నారు. అలాంటి సంస్థ పై వైసీపీ బెదిరింపులు పనిచేయవు. రాజధాని అమరావతి పై వైసీపీ కుట్రలను ప్రశ్నించిన ఆంధ్రజ్యోతి సంపాదకీయానికి సమాధానం చెప్పలేక దాడులు, నిరసనలతో వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోంది. ఆంధ్రజ్యోతి సంస్థపై వైసీపీ దాడిని అన్ని వర్గాలు ఖండించాలి. మీరు ఇలానే చేస్తే ప్రతి దాడులు కూడా ఉంటాయనే విషయాన్ని గుర్తుంచుకోండి. మీలాంటి తాటాకు చప్పుళ్లకు భయపడే వ్యక్తి ఆంధ్రజ్యోతి ఎండి వేమూరి రాధాకృష్ణ కాదు అనే విషయాన్ని ముందుగా తెలుసుకోండి. మీరు అధికారంలో ఉన్నప్పుడే భయపడలేదు ఇప్పుడు భయపడతారా ఇప్పటికైనా మారండి లేదంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరిస్తున్నా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మహబూబ్ నగర్ పార్లమెంట్ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాఘవరావు చౌదరి

## అయ్యప్ప స్వామి కి డాక్టర్ రవి శేఖర్ రెడ్డి పూజలు



**జూబ్లీహిల్స్ ఏప్రిల్ 08 (నేటి మన దేశమ్ ప్రతినిధి)**సనత్ నగర్ లో హనుమాన్ ప్రాంగణములో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం లో బుధవారం ఉత్సవం నిర్వహించారు. ఉత్సవాలలో భాగం గా ఉదయం 4 (నాలుగు) గంటలకు సుప్రభాత దర్శనం, నీటితో, తేనె తో, స్వచ్ఛమైన ఆవు నెయ్యితో రుద్రాభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం ఈ ఉత్సవాలకు ఏఐసీసీ జాతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఫణి స్వామి, సీతారాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, సోమేష్ కుమార్ , భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి..

**- జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య**



**నిర్మల్, ఏప్రిల్ 08 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం కల్పించాల్సిన ఫీజు రాయితీలను తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయు) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి దర్శనం భోజన్నను యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.

**ఫీజు మాఫీపై నిర్లక్ష్యం తగదు..**ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య మాట్లాడుతూ.. సమాజ హితం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం గుర్తించిందని, అందులో భాగంగానే వారి పిల్లల విద్య కోసం ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీలు కల్పించిందని గుర్తు చేశారు. అయితే, నిర్మల్ జిల్లాలోని పలు కార్పొరేట్ మరియు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఈ నిబంధనలను బేఖాతరు చేస్తున్నాయని మండిపడ్డారు. అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ఫీజు మాఫీ ఇవ్వకుండా పూర్తి స్థాయిలో ఫీజులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేశారు.

**డీఈఓ సానుకూల స్పందన..**జర్నలిస్టుల విజ్ఞప్తిపై జిల్లా విద్యాశాఖాధికారి సానుకూలంగా స్పందించారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ప్రభుత్వ నిబంధనలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఏ పాఠశాలైనా జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇవ్వడానికి నిరాకరిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, అటువంటి విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం జరిగిన ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ యోగేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జల్ద మనోజ్, దాసరి వేణు, జిల్లా సంయుక్త కార్యదర్శి హనుమాన్లు, సభ్యులు బ్రహ్మం, గంగారంతదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి లోనే ప్రసవం చేయించుకోవాలి

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



**జగిత్యాల,ఏప్రిల్ 08(నేటి మన దేశమ్ ప్రతినిధి)**::ప్రభుత్వ ఆసుపత్రి లోనే ప్రసవం చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జరిగే ఆరోగ్య వారోత్సవాల్లో బుధవారం సేఫ్ మదర్ హుడ్, సురక్షిత మాతృత్వం దినోత్సవ కార్యక్రమం పైన గర్భవతులకు మాతా శిశు సంరక్షణ కేంద్రంలో సురక్షిత ప్రసవం పై అవగాహన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పి సత్యప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని గర్భవతిగా నమోదు అయినప్పటి నుండి స్థానిక ఆశా కార్యకర్తల ద్వారా ఆరోగ్య కార్యకర్తల ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకుని టీడీ వ్యాక్సిన్లు రెండు మోతాదులు వేయించుకోవాలని, తదుపరి నాలుగు సార్లు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్చే పరీక్షించుకోవలెను. ఏలాంటి హైరిస్కు కేసులు ఉన్నా మాతా శిశు సంరక్షణకేంద్రమునకు పంపించవలెను. ఇక్కడ అన్ని సదుపాయాలు కలవు. నిష్ణాతులైన వైద్యాధికారులు, ప్రొఫెసర్లు ఉన్నందువలన ఎలాంటి హై రిస్కు కేసుల నైనా సురక్షిత ప్రసవం చేయడానికి ప్రయత్నిస్తారు. నవజాత శిశువులకు స్పెషల్ న్యూ బార్న్ కేర్ యూనిట్ ఉన్నందువలన అత్యవసర సేవలు అందించబడతాయి. కావున ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి సుజాత గవర్నమెంట్ ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ ఎం.జి కృష్ణమూర్తి గైనకాలజిస్ట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ మాధవి లత,ఆర్ఎం ఓ డాక్టర్ నరేష్, వైద్యాధికారులు, గైనకాలజిస్టులు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ వ్యవసాయ శాఖకు చెందిన అన్ని ప్రభుత్వ అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం



**కామారెడ్డి,ఏప్రిల్ 08.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రైతుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్న ఎమ్మెల్యే మదన్ మోహన్ వ్యవసాయ శాఖకు చెందిన అన్ని ప్రభుత్వ అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.సమావేశంలో ముఖ్యంగా ఎరువుల లభ్యతపై దృష్టి సారించిన ఎమ్మెల్యే, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో యూరియా సరఫరా పరిస్థితిని వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమయానికి సరిపడా యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇటీవల తాడ్వాయి మరియు ఎస్ఎస్ నగర్ మండలాల్లో మొక్కజొన్న పంటకు జరిగిన నష్టంపై కూడా ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. పంట నష్టానికి గల కారణాలను పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి, రైతులకు న్యాయం జరిగేలా సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ నివేదికను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కి సమర్పించి, రైతులకు తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు నియోజకవర్గంలోని 8 మండలాల్లో సుమారు 30,000 ఎకరాల్లో జొన్న పంట సాగు జరుగుతున్నట్లు వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, రైతులకు మార్కెటింగ్ సమస్యలు రాకుండా జొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు.అదేవిధంగా, భవిష్యత్తులో రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఆయిల్ పామ్ సాగు (పామ్ కల్టివేషన్)పై రైతులను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే గారు సూచించారు. పామ్ సాగు ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు మరియు ప్రోత్సాహకాలను రైతులకు వివరించాలని అధికారులను కోరారు.ఈ సమీక్షా సమావేశం ద్వారా రైతుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని, రైతులకు అండగా నిలబడటం తమ ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని, ప్రతి సమస్యను పరిష్కరించే వరకు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తానని తెలిపారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన సర్పంచ్ బాదే లింగయ్య



**కోదాడ, ఏప్రిల్ 08, (నేటి మనదేశమ్):** చిలుకూరు మండలం పోలేని గూడెం గ్రామ సర్పంచి బాదే లింగయ్య, ఈరోజు ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మరియు అంగన్వాడి స్కూళ్లలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, అంగన్వాడి సెంటర్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు అనంతరం పిల్లలతో కలిసి తను కూడా భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పౌష్టికరమైనటువంటి ఆహారం, పిల్లలకు తప్పకుండా అందించాలనీ, ఎండాకాలం కాబట్టి ఎండల తీవ్రత ఎక్కువ ఉన్నందున పిల్లలను తగు జాగ్రత్తగా చూసుకోవాలని అంగనవాడి టీచర్ కు మరియు ఆయాకు సూచించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్ష సమావేశం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (నేటి మన దేశమ్ ప్రతినిధి)** ఏప్రిల్ 8 జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం 08-04-2026న కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సమావేశాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు మరియు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు.భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలకు కేంద్ర పథకాలను సమర్థవంతంగా అందించేందుకు దిశ కమిటీ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి కోసం అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు మరియు అధికారులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల అధికారులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా సురక్షిత మాతృత్వం కార్యక్రమం




**కామారెడ్డి,ఏప్రిల్ 08,(నేటి మనదేశమ్ ప్రతినిధి)**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా, ఐ డి ఓ సి సమావేశ మందిరంలో సురక్షిత మాతృత్వం కార్యక్రమం జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణకు సురక్షిత మాతృత్వం కార్యక్రమాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. తల్లి, శిశు ఆరోగ్యం రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యమైన అంశమని ఆయన అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ప్రసూతి సేవలను గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే, ఆరోగ్య సిబ్బంది గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు మరింత చురుకుగా పనిచేయాలని ఆదేశించారు.అంగన్‌వాడీ మరియు ఆశా కార్యకర్తలు గ్రామ స్థాయిలో గర్భిణీలను గుర్తించి వారికి అవసరమైన పరీక్షలు, పోషకాహారం, టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సురక్షిత మాతృత్వం పై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ప్రత్యేక వర్క్‌షాప్ లో గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, ప్రసవానికి ముందు తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం ప్రాముఖ్యత, అలాగే తల్లి, శిశువు సురక్షితంగా ఉండే విధానాలపై అవగాహన పెంపొందించడం.కార్యక్రమంలో నిపుణులైన వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొని, గర్భధారణ సమయంలో తల్లులు ఎదుర్కొనే సమస్యలు, వాటి నివారణ మార్గాలు, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే సురక్షిత ప్రసవం కోసం ఆసుపత్రుల్లోనే ప్రసవం జరగాలని సూచించారు.ఈ వర్క్‌షాప్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరిస్తూ సమాజంలో సురక్షిత మాతృత్వంపై అవగాహన పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ రవీందర్, వైద్య శాఖ అధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఇతర సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్నవరం ఆలయం పాలకమండలి సభ్యురాలుగా గోడేటి భగవత్ కుమారి.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08,( నేటి మనదేశమ్)**,అన్నవరం పాలకమండలి సభ్యురాలుగా ఎటపాక మండలానికి చెందిన, భద్రాచలం మాజీ జెడ్పిటిసి గూడేటి రవి కుమార్, సతీమణి "గోడేటి భగవత్ కుమారి" పేరును ప్రభుత్వం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి చారిత్రాత్మకమైన అన్నవరం ఆలయానికి పాలకవర్గం సభ్యురాలుగా నియమించిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఐటీ మరియు విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా పోరాటాల పార్టీ సిపిఐ ని ఆదరించండి




**కోరుట్ల, ఏప్రిల్ 08(నేటి మన దేశమ్ ప్రతినిధి):**:నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న సిపిఐని ఆదరించి చేయూత నివ్వాలని భవిష్యత్తులో ప్రజా పోరాటాలను బలోపేతం చేయడానికి సిపిఐ కి అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక సహకారం అందించి ప్రజా ఉద్యమాల నిర్మాణానికి తోడ్పాటు ఇవ్వాలని సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కోరుట్ల, తోపాటు కథలాపూర్ మండల కేంద్రంలో ఇంటింటా సిపిఐ కార్యక్రమాన్ని బుధవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటా సిపిఐ కార్యక్రమాన్ని సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ప్రారంభించామని తెలిపారు సిపిఐ చేపట్టిన పోరాటాలు సాధించిన విజయాలు అలాగే రాబోయే రోజుల్లో ప్రజల కోసం చేయవలసిన కార్యక్రమాలను వివరించేందుకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు ప్రధానంగా ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికి ఈ ప్రచారంలో పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజల సాధక బాధగా కాలను స్వయంగా అడిగి తెలుసుకుంటామని పేర్కొన్నారు.. గత ఎన్నికలలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో ఆలస్యం జరుగుతుందని తెలిపారు.. భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో 1925 లో ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పరాయి పాలన పోయి మన దేశాన్ని మనమే పరిపాలించుకోవాలని స్వాతంత్ర ఫలాలు ప్రజలందరికీ చేరాలని ఎన్నో పోరాటాలు చేసి ఎందరో అమరులయ్యారని అటువంటి సిపిఐ పార్టీ భవిష్యత్తులో కూడా ఈ దేశంలో గాని ప్రపంచంలో శాంతి గాని ప్రజల ఆత్మ కోసం పోరాడే కమ్యూనిస్టు పార్టీని ఆదరించి అభిమానించాలని ఆయన కోరారు.. ఇండ్ల స్థలాలు నిరుపేదలైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆసరా పెన్షన్ లు పెంచి ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారన్నారు. ఇరాన్ అమెరికాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని శాంతి చేర్చాలతో ఆపాలని కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం గ్యాస్ నిల్వలు ఉండే విధంగా చర్యలు గైకొనాలని పెట్రోల్ డీజిల్ ఈ దేశానికి సరాపరయ్యేవి విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు..పెట్రోల్, డీజిల్, కొరత ఏర్పడి ధరలు పెంచితే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల మీద ఆర్థిక భారం పడకుండా చూడాలని పేర్కొన్నారు.. ఫసల్ బీమా యోజన పథకం అమలు చేసి అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అన్నారు.. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించాలన్నారు. కార్మికులకు అనుకూలంగా కార్మిక చట్టాలు అమలు చేయాలని కనీస వేతనాలు పెంచాలని కోరారు. రానున్న రోజులలో ఈ ప్రజా సమస్యలపై పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆదరించి ఇంటింటా ప్రచారంలో భాగంగా మీ వద్దకు వస్తున్న పార్టీ శ్రేణులకు విరివిరిగా విరాళాలు ఇవ్వాలని పార్టీని బలోపేతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు,ఎండి ముక్రం,మునుగోరి హనుమంతు ఇరువురాల, భూమేశ్వర్, వెన్న మహేష్, సాయి కిరణ్, శ్రీ గాద దేవదాస్, ఎన్నం రాధా, అందే వంశీకృష్ణ, కొక్కుల శాంత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...

### జిల్లా కలెక్టర్ కె.హరిత ..



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 08 (నేటి మనదేశమ్ ప్రతినిధి ) :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆసుపత్రి పర్యవేక్షకులు డా. ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. సుబోద్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి నుండి ప్రభుత్వ ఆసుపత్రిగా మార్చి 50 పడకల నుండి 330 పడకలకు ఆసుపత్రి సామర్థ్యాన్ని పెంపొందించడం జరిగిందని, తదనగుణంగా సిబ్బంది నియామకం, వైద్య పరికరాలను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య నిపుణులను నియమించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తద్వారా ఆసుపత్రికి వచ్చే ప్రజల సంఖ్య పెరిగిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఆసుపత్రికి వచ్చే నిధులతో అత్యవసర మందులు, ఆక్సిజన్, ఇతర పరికరాల కొనుగోలుకు వినియోగించడం జరుగుతుందని, ఇతర అవసరాలకు కావలసిన నిధులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణంలోని ఖాళీ స్థలన్ని పార్కింగ్ కొరకు కేటాయించాలని, ఆసుపత్రి ఆవరణలోని ప్రాంతాన్ని ప్రైవేట్ మెడికల్ షాప్ జిరాక్స్, క్యాంటీన్, ఇతరత్రా ఏర్పాటు చేసుకునేందుకు నిబంధనల ప్రకారం అనుమతించాలని, తద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆసుపత్రి అభివృద్ధికి వినియోగించాలని తెలిపారు. ఆసుపత్రికి అవసరమైన మార్చురీ వ్యాన్, అంబులెన్స్ కొరకు, ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నందున అవసరమైన ఆపరేషన్ థియేటర్, పరికరాలు, సిబ్బంది నియామకం కొరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించేందుకు కమిటీ సభ్యులు ఆమోదించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తొలగించిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను తిరిగి వీధిలోకి తీసుకోవాలి.



**మందమర్రి ఏప్రిల్ 08, (నేటి మనదేశమ్):** ఎస్సీ కేఎస్ సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటం మూడవ రోజుకు చేరుకుంది. పోరాటంలో భాగంగా మందమరి ఏరియాలోని మార్కెట్ ప్రాంతంలో బిక్షాటన చేస్తూ, కార్మికులు ప్రజలకు తమ గోడును తెలియజేశారు. ప్రజల నుంచి విశేష స్పందన రావడమే కాకుండా పోరాటానికి అండగా నిలబడుతామని బరోసా కూడా ఇవ్వడం జరిగింది . అనంతరం దూలం శ్రీనివాస్ ఎస్ సి కె ఎస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ. టెండర్ పేరుతో తొలగించి రోడ్డున పడేసి, రెండు నెలలు కావస్తున్నా. అలాగే అధికారులు సైతం వారి నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చాడానికే టెండర్ పేరుతో కాలయాపన చేస్తున్నారు. 12 సం"రాలుగా సింగరేణిలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తు తమ యవ్వనాన్ని, అనుభవాన్నే కాకుండా వాళ్ల విలువైన భూములను సైతం కొల్పోయిన వారి పట్ల అధికారులు ఇలా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు గా గుర్తు చేస్తున్నాం. ఇప్పటికైనా అధికారులు సానుకూలంగా స్పందించి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, కార్మికులందరినీ ఎలాంటి షరతులు లేకుండా పాత పద్ధతిలోనే పూర్తిస్థాయిలో అందర్నీ తీసుకోవాలని కోరుకుంటున్నాం. లేదంటే ఈ కార్మికుల పోరాటానికి ప్రజల మద్దతును పూర్తిస్థాయిలో కూడగట్టి ఈ పోరాటాన్ని ప్రజా పోరాటంగా ముందుకు తీసుకు రావడానికి కూడా వెనుకడుగు వేయమని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సురక్షిత మాతృత్వంతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యం: టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి

### తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణకు సమిష్టి కృషి అవసరం: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (నేటి మన దేశమ్)**సురక్షిత మాతృత్వంతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో “సేఫ్ మదర్ డే” కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించడంతో పాటు ఏఎన్‌సీ చెకప్‌లు మాతృ మరణాల రేటు తగ్గించడం సి–సెక్షన్, హై రిస్క్ గర్భధారణలు, అత్యవసర పరిస్థితులు, పీసీపీఎన్‌డీటీ చట్టం వంటి అంశాలపై డాక్టర్లకు వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, తల్లి––బిడ్డల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల వైద్య సదుపాయాలను అందిస్తున్నదన్నారు. గర్భధారణ ప్రారంభం నుంచే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, రక్తహీనత నివారణకు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. చిన్న వయసులో గర్భధారణ వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశమున్నందున మైనర్ బాలికల వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, సురక్షిత ప్రసవాలు మరియు తల్లి––శిశు ఆరోగ్య పరిరక్షణకు వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గర్భధారణ సమయంలో సమయానుకూల వైద్య పరీక్షలు, టీకాలు, పోషకాహారం ద్వారా తల్లి మరియు శిశువు ఆరోగ్యాన్ని కాపాడవచ్చన్నారు. సమగ్ర ప్రణాళికతో పనిచేసి మాతృ మరణాల రేటును (మీఫ్వతీఅఖశ్రీ వీశీఊఖశ్రీఊఎ) జీరోకు తీసుకురావడానికి కృషి చేయాలని తెలిపారు.కొత్తగా తల్లులైన మహిళలకు అవసరమైన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఆసుపత్రి స్థాయిలో ఆశా, ఏఎన్‌ఎంల ద్వారా మండల సమాఖ్య మహిళలకు తల్లి––బిడ్డల సురక్షితంపై వర్క్‌షాప్‌లు నిర్వహించి గర్భిణులకు సమగ్ర సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాతా, శిశు ఆరోగ్య పరిరక్షణ, సురక్షిత ప్రసవాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సేఫ్ మదర్ హుడ్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వసంత్ రావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. మురళీకృష్ణ, డీసీహెచ్‌ఎస్ డా. కవిత, ప్రోగ్రాం అధికారులు డా.నాగనిర్మల, డా . శశాంక్ , డాక్టర్లు, మెడికల్ ఆఫీసర్లు, గర్భిణీలు పాల్గొన్నారు.

# వేద రెస్టారెంట్ ను ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (నేటి మన దేశమ్)** సంగారెడ్డి పట్టణం లో కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన వేద మల్టీ క్యుసిన్ రెస్టారెంట్ ను బుధవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణం రోజురోజుకు విస్తరిస్తోందని, ఐఐటి హైదరబాద్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలతో పాటు హైదరాబాద్ నగరానికి చేరువ లో ఉండటం తో ఎంతో మంది సంగారెడ్డి నుండి నిత్యం రాకపోకలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజల అవసరాల కు తగ్గట్టు గా అదే స్థాయిలో హోటళ్ళు, రెస్టారెంట్ లు, వ్యాపార సముదాయాలు ఏర్పడుతున్నాయని అన్నారు. వేద రెస్టారెంట్ ద్వారా ప్రజలకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజనం అందించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, నాయకులు కూన సంతోష్, శ్రీశైలం , కౌన్సిలర్లు శైలేష్ రెడ్డి, రమేష్, రవి నాయక్, వంశీ, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు

# పెన్షన్ ప్రధాత నకారా - టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్



**జగిత్యాల ఏప్రిల్ 8(నేటి మన దేశమ్ ప్రతినిధి):**సుప్రీం కోర్టు ద్వారా పింఛను పొందడం ఉద్యోగి ప్రాథమిక హక్కుగా పెన్షనర్ల తరపున తీర్పు పొందడానికి కారకుడై న ధర్మ స్వరూప్ నకారా జయంతి వేడుకలు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం జిల్లా కేంద్రం లోని అసోసియేషన్ కా ర్యాలయంలో జరిగిన నకారా జన్మదిన వేడుకల సందర్భంగా మార్చి మాసం లో రిటైర్ అయిన ఉద్యోగులను కొమురయ్య, ఆంజనేయులు, గంగాదర్ తదితరులను సన్మానించారు.ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ పాల్గొన్నారు.అయన మాట్లాడుతూ పెన్షనర్ల హక్కుల కోసం తమ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటం చేస్తామన్నారు.టీ జీ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేరకు రిటైరయిన వారి బెనిఫిట్స్ చెలింపునకు, పీ అర్సీ, ఆరోగ్య కార్డులు తది తర డిమాండ్ల సాధన కోసం ఏప్రిల్ 17 నుంచి దశల వారీగా ఉద్యమిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథ్, ఉపాధ్యక్షులు ఎం. డి. యా కూబ్, ప్రకాష్ రావు, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం,సత్యనారాయణ మెట్ పల్లి అధ్యక్షులు కుందేళ్ల మురళి, ధర్మపురి అధ్యక్షులు కండ్లె గంగాదర్, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి. రాజేశ్వర్,మల్యాల అధ్యక్షులు ఎం. డి యాకూబ్ రెవిన్యూ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అవధులు లేని ఆనందం

### ఉపాధ్యాయుల కృతజ్ఞత
### గ్రామ ప్రజల ఆశీర్వాదం




**కామారెడ్డి,ఏప్రిల్ 08.(నేటి మనదేశమ్ ప్రతినిధి)** కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మరియు కె.పి రాజారెడ్డి జనసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ పెద్ద మల్లారెడ్డి లో డ్యుయల్ డెస్క్ బెంచీల పంపిణీ సందర్భంగా పాఠశాలలో కనిపించిన సంతోష దృశ్యాలు.వరద ముంపునకు గురైన గిరిజన గురుకుల పాఠశాల నాగిరెడ్డిపేట్ కు గ్రీన్కో ఫౌండేషన్ ఆపన్నహస్తం

# కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సమక్షంలో కంప్యూటర్ల అందజేత



**కామారెడ్డి,ఏప్రిల్ 08.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**కామారెడ్డి జిల్లా, సరంపల్లిలోని గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల, గతేడాది వచ్చిన భారీ వరదల కారణంగా తీవ్రమైన నష్టాన్ని చవిచూసింది. ముఖ్యంగా కంప్యూటర్ ల్యాబ్ పూర్తిగా నీట మునిగిపోయి విద్యార్థుల చదువుకు ఆటంకంగా మారింది. ఈ సమస్యను ప్రిన్సిపల్ బి. అమర్ సింగ్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఐఏఎస్ దృష్టికి తీసుకువెళ్లగా, వారు సానుకూలంగా స్పందించి తక్షణ సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.?ఈ సందర్భంగా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు.. గ్రీన్కో ఫౌండేషన్ ప్రతినిధులకు, అలాగే ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎల్లారెడ్డి బస్టాండ్ లో ఎంక్వయిరీ మూసివేత




**కామారెడ్డి,ఏప్రిల్ 08.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**ఎల్లారెడ్డి బస్టాండ్ లో నెల రోజులుగా విచారణ కేంద్రం మూసి ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కంట్రోలర్ లేకపోవడంతో బస్సుల సమయం తెలియక గందరగోళం ప్రయాణికులు నెలకొన్నది హైదరాబాద్ కామారెడ్డి వంటి ప్రాంతాలకు వెళ్లేవారు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. కావున అధికారుల స్పందించి వెంటనే సిబ్బంది నియమించాలని ప్రజలు కోరుతున్నారు బస్సులో రాకపోకల సమాచారం అందక ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

# మూడుచింతలపల్లి పీహెచ్‌సీపై అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**శామీర్‌పేట ఏప్రిల్ 08, (నేటి మనదేశమ్):** మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కామిడి వీరారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ఫైజాన్ అహ్మద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జాము రవి ఆయనతో కలిసి పీహెచ్‌సీ కార్యకలాపాలను పరిశీలించారు.కేంద్రంలో నిర్వహిస్తున్న రోజువారీ ఓపీ రికార్డులు, ఇతర పరిపాలనా రికార్డులను ఆయన సవివరంగా తనిఖీ చేశారు. గర్భిణీ స్త్రీలతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం డ్రగ్ స్టోర్ గది, ల్యాబొరేటరీ విభాగాలను పరిశీలించి, ల్యాబ్ టెక్నీషియన్లతో మాట్లాడి సేవల స్థితిగతులపై ఆరా తీశారు.ఆరోగ్య కేంద్రంలో శుభ్రత, సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. దమయంతి, ఆర్వో హర్షద్, మేనేజర్ ఉష, ఆర్‌ఐలు రాజేశ్వర్ రెడ్డి, గౌతమి, శానిటేషన్ సూపర్వైజర్ మోహన్ సింగ్, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from # 5-5-426, M.J. Road, Hyderabad and Printed at SKYLINE PRESS, # D.No. 5-5-426, M.J. Road, Hyderabad - 500 001 . Ph: 24734846, 9701891645, E-mail: netimanadesam96@gmail.com